# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 273 (కాంప్లిమెంటరీ కాపీ) 05-7 - 2024 పేజీలు : 12 Digital Edition


## దొడ్డి కొమురయ్య కు నివాళులర్పించిన ముఖ్యమంత్రి



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆ యోధుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, ఇతర ప్రతినిధులు శ్రీ కొమురయ్య కి నివాళులు అర్పించారు.

## ప్రధాని మోదీని కలిసిన భారత క్రికెటర్లు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్బీ

టీ20 వరల్డ్ కప్ సాధించిన భారత జట్టు ఆటగాళ్లు ఈరోజు ప్రధాని మోదీని కలిశారు. గురువారం ఉదయం 6 గంటలకు ఢిల్లీ విమానాశ్ర యంలో దిగిన క్రికెటర్లు ఐటీసీ మౌర్య హోటల్లో బ్రేక్ ఫాస్ట్ చేసి అక్కడి నుంచి ప్రధాని నివాసానికి చేరుకుని ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారిని ప్రధాని మోదీ అభినం దించారు..

## ఝూర?ండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రాంచీ: ఝూర?ండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు సీఎంగా కొనసాగిన చంపయీ సోరెన్ బుధవారం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో చంపయీ నివాసంలో ఎమ్మెల్యేలు సమావేశమై హేమంత్ సోరెన్ ను తమ సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరగా.. గవర్నర్ సమ్మతి తెలిపారు. ఈ నేపథ్యంలో ఝూర?ండ్ సీఎంగా హేమంత్ మూడోసారి పగ్గాలు చేపట్టారు.

## రాజ్యసభ పదవికి రాజీనామా



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

సీనియర్ పొలిటీషియన్, రాజ్యసభ ఎంపీ కే.కేశవరావు (కేకే) తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.సీనియర్ పొలిటీషియన్, రాజ్యసభ ఎంపీకే.కేశవరావు (కేకే) తన రాజ్యసభ సభ్యత్వారాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్‌ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ కు తన , రాజీనామాలేఖను సమర్పించారు. బుధవారం సాయంత్రంఆయన కాంగ్రెస్ జాతీయ నేతల సమక్షంఅధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.బీఆర్ఎస్ నుంచి రాజ్యసభకు ఎంపీగాఎంపికయ్యారు. పార్టీ మారితే ఆయనపై అనర్హతవేటు పడుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన తనరాజ్యసభ పదవికి రాజీనామా చేశారు.

## మేక పిల్లలకు పాలిచ్చి సాకుతోంది ఓ గోమాత



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

తల్లి ప్రేమకు మూగజీవాలు అతీతం కాదు. తమ పిల్లల్లకి పాలిచ్చి పోషించడమే కాదు. ఆకలితో ఉన్న మేక పిల్లలకు పాలిచ్చి సాకుతోంది ఓ గోమాత. జాతి వేరైనా.. పాలిచ్చి మాతృ ప్రేమను చాటుకుంది ఆ గోవు. కులం, మతం పేరుతో కొట్టుకుంటున్న నేటి సమాజంలో జాతులు వేరైనా ఒక్కటిగా కలిసి ఉంటూ ప్రేమను చాటుతున్న ఆ గోవు వీడియో వైరల్?గా మారింది. ఆవును దేవతల తల్లి అని పిలుస్తారు. భారతదేశంలో గోమాతకు ఉన్న ప్రత్యేకత ఇక చెప్పనక్కర్లేదు. సాధు జంతువుగా పేరుగాంచిన గోవు తన జీవితాన్ని ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుంది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో తన లేగ దూడతో సమానంగా మేక పిల్లలకు పాలిచ్చి సాకుతోంది ఓ గోమాత.అల్లూరి జిల్లా ఏజెన్సీ జీకే వీధి మండలం చాపరాతిపాలెం గ్రామమది. విసిరి పారేసినటు అక్కడక్కడ గిరిజనుల ఇళ్లు దర్శనమిస్తుంటాయి. ఆ ప్రాంతంలోని కొండపై ఓ రైతు కంకిపాటి బాలరాజు నివసిస్తూ ఉంటాడు. అతనికి 10 మేకలు.. మరో పది ఆవులు ఉన్నాయి. ఓ ఆవుకు లేగదూడ, మరో మేకకు రెండు మేకపిల్లలు జన్మనిచ్చాయి. అయితే ఆ మేక పిల్లలకు తల్లి దగ్గర అవసరమైన పాలు లేక దూరం పెట్టడంతో ఆకలితో అలమటిస్తున్నాయి. దీంతో తన లేగదుడకు పాలనిచ్చే గోవు వైపు చూసాయి. ఆ రెండు మేకపిల్లలు కూడా ఆవు పాలకోసం ఆవుదగ్గరకు వెళ్లాయి. ఆ లేగ దూడతో సమానంగా ఆ రెండు మేకపిల్లలకు తన పాలను ఇచ్చి ఆకలి తీర్చింది గోమాత. తల్లి ప్రేమను మేక పిల్లలకు కూడా పించింది. మేక పిల్లలు పాలు తాగినా ఆవు మౌనంగా ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఆవు మేకల మాతృ బంధాన్ని చూస్తే ముచ్చటగా ఉందని మురిసిపోతున్నాడు ఆవు యజమాని బాలరాజు. గోమాత తన లేగ దూడతో పాటు రెండు మేక పిల్లలకు పాలిచ్చే ఘటన చర్చనీయాంశమైంది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఎంతైనా గోమాత కదా మరి అని చర్చించుకుంటున్నారు నెటిజన్లు. గోమాతకు సలాం చేస్తున్నారు


## ప్రధాని మోదీ ని కలిసిన తెలంగాణ సీఎం





ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర సమస్యలపై చర్చించారు.రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గురువారం ఇక్కడ ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకుని రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రెడ్డి వెంట ఉన్నారు.గత నెలలో వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోదీ, రెడ్డిల మధ్య జరిగిన తొలి సమావేశం ఇదే . దక్షిణాది రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి మోదీతో చర్చించినట్లు ఆ వర్గాలు తెలిపాయి .అంతకుముందు రోజు, రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు మరియు ఇద్దరు నేతలు తెలంగాణకు సంబంధించిన విషయాలపై చర్చించారు.చర్చల వివరాలను అధికారికంగా వెల్లడించనప్పటికీ, రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర సాయం తదితర అంశాలు ఎజెండాలో ఉన్నట్లు తెలిసింది.గత ఏడాది దక్షిణాది రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు .



## ముగిసిన ప్రధానితో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్: న్యూ ఢిల్లీ :

ప్రధాని మోడీతో సీఎం చంద్రబాబు భేటీ ముగి సింది. ఏపీకి సంబంధించిన కీలక అంశాలు ప్రధానితో చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. ఏపీకి ఆర్థిక సాయం, ఇతర అంశాలను ప్రధానికి వివ రించినట్లుగా తెలుస్తోంది. బడ్జెట్‌లో ఏపీకి మేలు జరిగేలా కేటాయింపులు చంద్రబాబు కోరినట్లు సమాచారం. అంతకుముందు రాష్ట్రానికి చెందిన ఎన్డీయే ఎంపీలతో కలిసి కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను చంద్రబాబు కలిశారు. ఆయనతో వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్రమంత్రులు అమిత్‌షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో చంద్రబాబు సమావేశం కానున్నారు....

## రెడ్ బుక్ పేరుతో టార్గెట్ చేసి దాడులు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

రాష్ట్రంలో టీడీపీకి ఓటు వేయలేదని ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని వైఎస్ జగన్మోహన్ రెడ్డి. అన్నారు శిశు పాలుని మాదిరిగా చంద్రబాబు పాపాలు పండుతున్నాయి. రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు. వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రెడ్ బుక్ పేరుతో టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు.. ఇలాంటి వెంటనే ఆపాలని వైఎస్ జగన్ హెచ్చరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లాలో జైలులో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'పిన్నెల్లిపై అక్రమ కేసులు పెట్టారు. పిన్నెల్లిపై హత్యానేరం మోపారు. కారంపూడి సీఐని పిన్నెల్లి కనీసం చూసిన దాఖలాలు కూడా లేవు. మే 14న ఘటన జరిగితే.. మే 23న హత్యాయత్నం కేసు నమోదు చేశారు. నిజంగా దాడి జరిగితే ఆ మరుసటి రోజు కేసు ఎందుకు పెట్టలేదు?. ఒక్క పిన్నెల్లిపైనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఇలానే దాడులు కొనసాగుతున్నాయి. ప్రజలకు మంచి చేసే రాజకీయాలు చేయాలి కానీ.. దౌర్జన్యం కాదు.టీడీపీకి ఓటు వేయలేదన్న కారణంతో అక్రమ కేసులు పెడుతున్నారు. టీడీపీకి ఓటు వేయలేదని ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్ విగ్రహాలను కూడా ధ్వంసం చేశారు. ప్రజలు అన్నీ చూస్తున్నారు. దాడుల రాజకీయాలు ఎక్కువ కాలం నిలబడవు. లెక్క జమ చేసి ప్రజలు బాబుకు గట్టిగా జవాబిస్తారు. ప్రతీ గ్రామం, మండల పరిధిలో రెడ్ బుక్ పేరుతో దాడులు చేస్తున్నారు. టీడీపీ వాళ్లే కొట్టి.. అక్రమ కేసులు బనాయిస్తున్నారు. దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు. దాడుల రాజకీయాలు మంచిది కాదు.. దగ్గరుండి దాడులను పోత్సహించడం , ఇలాంటివి వెంటనే ఆపాలని హెచ్చరిస్తున్నా అంటూ వార్నింగ్ ఇచ్చారు.

# కాస్మోటిక్,మెస్ చార్జీలు పెంచాలి



కొండేటి శ్రీను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//

నల్లగొండ జిల్లా,నాగార్జున సాగర్ నియోజక వర్గం, నిడమనూరు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల హాస్టలను కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు,ఈ సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని,సొంత భవనాలు నిర్మించాలని,నాణ్యమైన భోజనం అందించాలని కోరారు,విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన సంక్షేమ హాస్టల్లో తీరు మారలేదని వానొస్తే వలవల,గాలివస్తే గలగల తీరుగా ఉందని, హాస్టల్లకు ప్రహరి గోడలు, గేట్లులేక పాములు తేళ్లు వస్తున్నాయని అన్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేకపోవడం వలన అరకొర సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు అసౌకర్యాలకు గురై అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ప్రతి మండలంలో సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు నిర్మించి ఇవ్వొచ్చని తెలియజేశారు. ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి మల్లిస్తూ తమ స్వార్థ ప్రయోజనాలకు పాలకులు వాడుకుంటున్నారని తెలిపారు.సంక్షేమ హాస్టల్ లో పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, పెట్టెలు దుప్పట్లు ఇవ్వలేదని మెనూ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాచ్మెన్లు స్వీపర్లు వంట మనుషుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు.సంక్షేమ హాస్టళ్లకు మ్యాట్రిన్లు వార్డెన్లను ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.ఒక్కొక్క వార్డెన్ కి రెండు మూడు హాస్టల్ ఇన్చార్జులుగా ఉన్నారని, వార్డెన్లు సంక్షేమ హాస్టల్ వద్దనే నివాసముండి విద్యార్థినీ విద్యార్థులను కంటికి రెప్పలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వింజమూరు శివ,మండల నాయకులు కుంచం శేఖర్,వింజమూరు కిరణ్, రావులపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించిన : మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం

హాలియా మున్సిపాలిటీఇబ్రహీంపేట ఒకటో వార్డుప్రజల చెంతనే ప్రజావాణి కార్యక్రమాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రతి వార్డులో ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కార్యక్రమాన్ని నిర్ణయించడం జరిగినదిఈరోజు హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట ఒకటో వార్డు నందు వార్డ్ ఆఫీసర్ ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారులు ఎడవల్లి నరేందర్ రెడ్డి హాజరై ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినదితదనంతరం మాట్లాడుతూప్రతి గురువారం ప్రతి వార్డులో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుట జరుగుతున్నది కావున వార్డు ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోగలరని తెలిపారు.మొట్టమొదటిగా ఒక అర్జీను వార్డుకు చెందిన అంజాద్ ఖాన్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో వార్డు అధికారికి అందజేయడం జరిగినవార్డులో తీవ్రమైన కరెంటు కోత సమస్య ఉన్నందున ,అట్టి సమస్యలు పరిష్కరించి వార్డ్ కే, హెల్పర్ ను ఏర్పాటు చేయించే విధంగా మరియు మిషన్ భగీరథ నీరు వృధాగానియకుండా కట్టుదుటమైన చర్యలు చేపట్టి నాలాలు లేని దగ్గర నాళాలు ఏర్పాటు చేయవలెను అదేవిధంగా వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకొని దోమల బెడద నుండి మలేరియా టైఫాయిడ్ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు గానే అరికట్టే విధముగా ప్రతి మురుగు కాలువలలో వారానికి రెండు మూడుసార్లు బ్లీచింగ్ చేయవలసిందిగా కోరడమైనదిప్రభుత్వ కార్యాలయం గా ఉన్నటువంటి పురాతన గ్రామ పంచాయతీని గ్రంథాలయం లాగా మార్చి యువకులకు అందుబాటులో ఉండే విధంగా సరికొత్త రూపురేఖలు తీర్చిదిద్దగలరని వార్డు అధికారులకు అర్జీ అంద చేయూట జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో మొదటి వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య యాదవ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎం డి అక్బర్ ఖాన్,యాచారం తాజా మాజీ సర్పంచ్ రాములు గౌడ్,వార్డు అధికారులు, అంగన్వాడి టీచర్,ఆశా వర్కర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్ నాయక్ ను సన్మానించిన బియస్ఎన్ ఫౌండేషన్ చైర్మన్



ప్రజా గొంతుక/ మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

గట్టుప్పల మండలం అంతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని దేవుల తండాలో అంతంపేట ఎంపీటీసీగా గెలుపొంది ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవి విరమణ పొందిన ఎంపీటీసీ నేనావత్ బంతి లాల్ నాయక్ ను బి. యస్. ఎన్. ఫౌండేషన్ చైర్మన్ బానవత్ సుధాకర్ నాయక్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయక్ మాట్లాడుతూ అంతంపేట ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసిన బంతి లాల్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో బంతిలాల్ నాయక్ ప్రజా ప్రతినిధిగా ఇంకా పెద్ద హోదాలో ప్రజలకు సేవచేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నేనావత్ రఘు నాయక్, చరణ్, గణేష్, జటావత్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు.

# 11వ వార్డు సమస్యలు పరిష్కరించాలి

## ప్రజావాణిలో సిపిఎం వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకిర్//నల్లగొండ జిల్లా//

విలీన ప్రాంతమైన11వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య కోరారు

గురువారం 11వ వార్డు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక అధికారి జ్యోతికి వార్డు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2013లో గ్రామపంచాయతీ గా ఉన్న మామిల్లగూడెం ప్రాంతాన్ని పట్టణంలో కలిపి పట్టణ వాసులుగా ప్రకటించి ఉన్న ఉపాది హామీని తొలగించారు తప్ప అభివృద్ధికి చర్యలు చేపట్టలేదని అన్నారు.రాజీవ్ గృహకల్ప నుండి కతాల గూడెం వరకు రోడ్డు గుంతల మాయమై ఉన్నదని దానికి వెంటనే డబుల్ సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేయాలని,అర్బన్ కాలనీ గ్రౌండ్ కు ప్రహరీ గోడ నిర్మించి వాకింగ్ ట్రాకర్, ఓపెన్ జిమ్,క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని పిహెచసి సబ్ సెంటర్ కు డాక్టర్, అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. ఖాతాల గూడెం స్మశాన వాటికకు ప్రహరీ గోడ,స్మశాన



దిమ్మెలు, వాటరు,బాత్రూములు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దేవరకొండ రోడ్డు నుండి పాలకూరి సంతోష్ ఇంటి మీదుగా పనస చంద్రయ్య ఇంటి వరకు,మరియు కమ్యూనిటీ హాల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు.11వ వార్డులో ఎక్కువమంది ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ఇండ్లు మరియు గ్రామకంఠం సంబంధించిన ఇల్లు కాబట్టి ఇంటి పన్ను డిమాండ్ నోటీసు హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని మున్సిపాలిటీ వారు ఇంటి యజమాని పేరు లేకుండా చేయడం సరికాదని ,వెంటనే ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను డిమాండ్ నోటీసు ఇవ్వాలని కోరారు.గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు సంతోష్ నగర్ లో అంతర్గత రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సంతోష్ నగర్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీ చేపట్టాలని కోరారు.వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున పిచ్చి మొక్కలు చెత్తాచెదారాలు తొలగించి పారిశుధ్య నిర్వహణ చేయడం కోసం వార్డుకు మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు.పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం ఆప్షన్ 3ను రద్దుచేసి మున్సిపల్ పరిధి బయట నుండి బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ,శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య ,వార్డు ప్రజలు భిక్షమయ్య, వెంకన్న ,వార్డు ప్రజావాణి అధికారులు ఆశ, అంగన్వాడీ,ఆర్.పీ ఎలక్ట్రిసిటీ హెల్పర్ వెంకట్ రెడ్డి,రమాదేవి, సునీత, సైదమ్మ,క్రాంతి, కవిత,మమత, నూర్జహాన్,తదితరులు పాల్గొన్నారు

## ఐ ఐ టి ఫలితాల్లో వెలిసిన కృష్ణవేణి పాఠశాల ఆణిముత్యం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా //నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్నియోజక వర్గం హాలియామునిసిపాలిటీలో స్థానికకృష్ణవేణిహైస్కూల్కిచెందినవిద్యార్థిఎశం మనీషా రెడ్డిబాసర ఐ ఐ టిఫలితాలలఏ ప్రతిభ కనబరిచిసీటు సాధించింది.ఈ సందర్భంగా పాఠశాలలోజరిగిన కార్యక్రమంలోపాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డిమాట్లాడుతూ ఐ ఐ టిలో సీటు సాధించడంతో పాటుపదవ తరగతిఎస్ ఏస్ సి ఫలితాలలో10/10 పాయింట్లు సాధించిన మనీషాను ప్రత్యేకంగా ఇలాంటి అద్భుతమైన అభినందించారు.సాధించ పాఠశాలలోనిదర్శనం విజయాలుజి అందించే నాణ్యమైన విద్యకు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# జూల్కె4ను రైతు రక్షణ దినంగా ప్రకటించాలి

# దొడ్డి కొమరయ్య స్పూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

దొడ్డి కొమరయ్య స్పూర్తితో ప్రజాసమస్యలు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు స్థానిక దొడ్డి కొమరయ్య భవన్లో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ ఉద్దేశించి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి మాట్లాడుతూ నాటి వీరతెలంగాణ స్పూర్తితో సమస్యలు లేని తెలంగాణ కోసం ఐక్యంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, మన రాష్ట్రమునకు రావల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాల అమలుకు రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర మంత్రులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు, విధులను, నిధులను కుదిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అవే సమస్యలు వెంటాడుతున్నాయని, ఆసమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందటంతో గత పాలకులను ఓడిరచారని, 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గత పాలకుల మాదిరిగా కాకుండా ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జరగబోయే బడ్జెట్ సమావేశాలలో నల్లగొండ జిల్లా సాగు, తాగు నీటి ప్రాజెక్టుల పూర్తికి గత ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని కోరారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణితోపాటు ప్రకటించిన నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని, ఇంటి స్థలంలేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని, గతంలో ఇంటి స్థలాలల కోసం కొనుగోలు చేసిన భూమిని వారికే పంపిణి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మంత్రి వర్గ ఉపసంఘం విధివిధానాలు చేయడం అలస్యం అవుతుంది కాబట్టి వెంటనే ఖరీఫ్ సాగుకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ స్వల్పకాలిక రుణాల కింత ఒకే సారి రెండులక్షల రూపాయలు మాఫి చేసి, కొత్త వ్యవసాయ రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం బ్యాంకర్లను ఆదేశించాలని అన్నారు. కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న నగదును కూడా ఖరీఫ్ సీజన్ నుండే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన అన్ని రకాల పించన్లను ఇవ్వాలన్నారు.దరణిలో నెలకొన్న అనేక భూ సమస్యల పరిష్కారానికి కాలపరిమితి నిర్ణయించి పర్యవేక్షణ చేయాలన్నారు.జూల్కె 4 దొడ్డి కొమరయ్య అమరుడ్కెన రోజును రైతురక్షణ దినంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు.

వీరతెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం భూమి,భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసమే జరిగిందని అన్నారు.నాడు భూమి కోసం పోరాటాలు జరిగితే వివిధ ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వాలు నిర్వాసితులను చేసి నష్టపరిహారం కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. నిర్వాసితుల తరపున తమ పార్టీ నికరంగా నిలబడి నష్టపరిహారం ఇప్పించేందుకు ఉద్యమాలు చేస్తామన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

1946 జూల్కె 4నాడు రోజున దొడ్డి కొమరయ్య న్కెజామ్ పోలీసులకు, భూస్వాములు గుండాలు పొట్టన పెట్టుకున్నారని అన్నారు. వీర తెలంగాణా సాయుధ పోరాటంలో తొలి అమరుడని అన్నారు. ఈ పోరాటం 1946 నుండి 1951 వరకు జరిగిందన్నారు. న్కెజామ్ ప్రభుత్వం 1500 మందిని, యూనియన్ సైన్యాలు 2500 మందిని ఎర్రజండా ముద్దుబిడ్డలను పొట్టన పెట్టుకున్నాయని పేర్కొన్నారు.నేటి యువత గత చరిత్రను కూడా అధ్యయనం చేయాలని అన్నారు. పోరాటం ఫలితంగానే భూసమస్య రంగం మీదకు వచ్చిందన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పంచిందని, 3వేల గ్రామాలలో గ్రామ ప్రజారాజ్యాలను స్థాపించి భారత దేశ ప్రజల దృష్టిని ఆకర్షించిందని గుర్తు చేశారు.

ఈ సభలో సిపిఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం,పి. నర్సిరెడ్డి,వి.నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య,తుమ్మల పద్మ,యన్ వెంకటరమణారెడ్డి,అనంతుల శంకరయ్య, బూతం అరుణ, సరోజ, , కొండ వెంకన్న, బొల్లు రవింద్రకుమార్, మన్నెం బిక్షం, సైదాచారి, పప్పుల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ సేవలవేదికగా ప్రజావాణి కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// పెద్దవూర//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం పొల్తితండ గ్రామ పంచాయతీ లో గ్రామ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ సేవల వేదికగా (గ్రామ ప్రజావాణి) కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్, స్కూల్ హెడ్మాస్టర్ ఎన్ సుశీల మేడం,స్కూల్ టీచర్ జ్యోతి,మరియు గ్రామ సంఘం సహాయకులు పొల్తి శంకర్ నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ పొల్తి హరిలాల్ అంగన్ వాడి టీచర్ సరోజ,విజయ, శారద,ఆశ వర్కర్ కే పద్మ, గ్రామ బిల్ కలెక్టర్ పొల్తి రాజరావు,పాకిర, మంగ్త,ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పి రవీందర్, పి చంద్యా,బి గోన, పి దత్తు,డి శ్రీను,బి శ్రీను,మీటింగ్ లో పాల్గొనడం జరిగింది

## ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి రేపు నల్లమలలో

# పర్యటించనున్న మంత్రి జూపల్లి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నేడు,రేపు రెండు రోజుల స్టడీ టూర్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధ్యయనం -క్షేత్రస్థాయిలో పరిశీలన, పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక,పర్యాటక ప్రదేశాల్లో సౌకర్యాల కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై కసరత్తు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నల్లమల అటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎకో టెంపుల్, రివర్ టూరిజం, సమూహాల అభివృద్ధి, వసతుల కల్పనపై కసరత్తు ప్రారంభించింది. నల్లమల్ల ప్రాంతాన్ని పర్యాటక హాబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల బృందం జూలై 5, 6న.. నల్లమలలో పర్యటించనుంది. రెండు రోజుల స్టడీ టూర్ లో భాగంగా పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

## గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కరించాలని వినతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామ ప్రత్యేక అధికారి విజయ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కోటేష్ లకు గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిలు మలికంటి చంద్రశేఖర్ పాలోజు సుదర్శన్ లు మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, మురికి కాలువలు చెత్త పేరుకుపోయి, మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన వెదజలుతున్నాయని, వర్షాకాలం వస్తున్నందున సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వారన్నారు. రాత్రి వేళా వీధి దీపాలు వెలగడం లేదని, బజార్లో కంపచెట్లు పెరిగిపోయి రోడ్డుకు గడ్డం గా ప్రజల రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదనివారన్నారు. అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, సైదమ్మ,జానమ్మ, తదితరులు పాల్గొన్నారు

## సాయుధ పోరాట వేగుచుక్క దొడ్డి కొమరయ్య దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తాం

అమరజీవి నీవు కొమరయ్య అందుకో జోహార్లు కొమరయ్య
సిపిఎం మండల కార్యదర్శి ఎస్.మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కుమరయ్య 78వ వర్ధంతిని సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటము 1946 నుండి 1952 వరకు భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగినటువంటి పోరాటంలో జూలై 4వ తారీఖు నాడు విసునూరు దేశ్ముఖ గుండాల తుపాకి తూటాలకు దొడ్డి కొమరయ్య మొట్టమొదటి అమరుడైనాడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అంటేనే భూస్వామి వ్యతిరేక పోరాటం నిజాం నిరంకుశ పాలనను ఎదిరించడం నెహ్రూ నైజాం సైన్యపు ఊచకోతను ధిక్కరించడం మూడువేల గ్రామాలలో ఎర్రజెండాలను ఎగరేసి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని అన్నారు. నాలుగు వేల మంది తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైరారని అన్నారు. వారి యొక్క పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకపోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దొడ్డి కొమరయ్య వీరమరణం పొంది 78 సంవత్సరాలు అవుతున్న ఆయన జ్ఞాపకాలు మాత్రం తెలంగాణ చరిత్రలో ఎన్నటికీ సజీవంగానే ఉంటాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఐదు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%బా% సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల,సుల్తాన్, మహేష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జయంతి సందర్భంగా పూలమాలలు వేసిన యువజన నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

ఆత్మకూరు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు పల్లపు విజయ్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మహోజ్వల శక్తి అని అన్నారు . అతను ప్రజల కోసం చేసిన సాయుధ పోరాటం గురించి ఎంత చెప్పిన తక్కువే అని అన్నారు . ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యాన్నే గడ గడలాడించిన వీర యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్నం ఏలెందర్ , అల్లూరి యువజన సంఘం సభ్యులు సోమేష్, ఉదయ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు .

## "దొడ్డి కొమరయ్య" విగ్రహావిష్కరణ చేసిన మాజీ మంత్రి, సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూలై 04 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండల కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ లైన్ లో పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పటు చేసిన.తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు "దొడ్డి కొమరయ్య " విగ్రహావిష్కరణ చేసిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిసబితా ఇంద్రారెడ్డి మాట్లాడు :- దొడ్డి కొమరయ్య పోరాటం.యవత తెలంగాణ ప్రజలలు మరువలేనిది,తెలంగాణ తొలి ముఖ్యమంత్రికల్వకుంట్ల.చంద్రశేఖర్ రావు దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతి, కార్యక్రమాలు అధికారిక లాంఛనాలతో జరిపారని గుర్తుచేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కుర్మసంగం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇలాంటి కట్టడాలు భావితరాలకు చూపించాలి



మెట్లభావి(కోనేరు) పరిశీలన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//(చిక్కిరిశ్రీకాంత్)మహేశ్వరంమండలకేంద్రంలోప్రాచీనకట్టడంమెట్లభావి(కోనేరు)శిథిలావస్థకుచేరినవిషయంతెలుసుకున్నసబితమ్మఇలాంటికట్టడాలనుభావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో. ప్రత్యేక చొరవ తీసుకుని గత ప్రభుత్వం నుండి దాదాపు కోటి రూపాయలు మంజూరు చేయించి పునర్నిమిస్తున్న పనులను తుదిదశకు చేరడంతో. అక్కడక్కడ మిగిలిపోయిన ప్యాచ్ వర్కులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి చిన్న వర్క్ కూడా కనిపించకూడదని అధికారులను ఆదేశించారు,మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిమెట్లభావిని సాధ్యమైనంత త్వరగా సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సబితమ్మ అభిమానులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.





## పెద్దమ్మ దేవిని ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

ఆత్మకూర్ ఎం జులై 4 ( ప్రజా గొంతుక న్యూస్ ) మండలంలోని కొరటికల్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన పెద్దమ్మ గుడి ఆలయంలో ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చామకూర ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు పెంటయ్య, సెక్రటరీ మురళి,ముదిరాజ్ సంఘం సభ్యులు నారాయణ శ్రీను, మల్లయ్య,నరేష్,నరేందర్, శివకుమార్,సురేష్,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఈనెల 8వ తారీఖు ఉదయం 10 గంటలకు దుమ్ముగూడెం మండలంలోని నడికుడి వివిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రావులపల్లి రవికుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజి అయోధ్య, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పద్మ, రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాల విశ్వనాథం, ఏపూరి బ్రహ్మం, సంద్ర నరేంద్ర కుమార్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు , తదితర ముఖ్య నాయకులంతా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో. దుమ్ముగూడెం సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, రైతు సంఘం నాయకులు బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, కోర్స.రమేష్, పాయం కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జరిగిన బదిలీల ప్రక్రియలో భాగంగా భద్రాచలం ఏఎస్పీగా పని చేస్తున్న పరితోష్ పంకజ్ ఐపీఎస్ గా పదోన్నతి పొంది కొత్తగూడెం ఓ ఎస్ డి గా బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా జనగాం ఏఎస్పీగా పని చేస్తున్న అంకిత్ కుమార్.ఐపిఎస్ బదిలీపై భద్రాచలం ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతరం ఈ ఇరువురు అధికారులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డైరెక్టర్ డాక్టర్,అమర్ సింగ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్,అమర్ సింగ్ విజిట్ చేయడం జరిగింది.డాక్టర్ అమర్ సింగ్ చికెన్ సెల్ ఎనీమియా ప్రోగ్రాం గురించి డాక్టర్ శ్రీధర్ ని అడిగి తెలుసుకొని తగుచూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, చికెన్ చల్ పరీక్ష చేసిన వారందరికీ అబాకార్డ్స్ కూడా క్రియేట్ చేయాలని సూచించడం జరిగింది, తరువాత ల్యాబ్ లో జరుగుతున్నటువంటి పరీక్షలను పరిశీలించడం జరిగింది,టీ హబ్ లో జరుగుతున్నటువంటి పరీక్షలను రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ స్పందన,మరియు డీఎస్ఓ డాక్టర్ రాకేష్,పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్. హెచ్ ఈ ఓ వేణుగోపాల్. కృష్ణ హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్,ఎల్ టి గోపి, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో.విద్యాసంస్థల బంద్ విజయవంతం




వలిగొండ జులై 4 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో మరియు గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థల హెడ్ మాస్టర్ లకు వినతి పత్రం ఇచ్చి బంద్ చేయడం జరిగింది.ఈ సందర్బంగా విద్యార్థులతో విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్, పేపర్ లీకులకు కారణమైన %చీూా% సంస్థను రద్దు చేయాలని పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా మూతపడుతున్న ప్రభుత్వ పాఠశాలలను ఆపాలని కోరుతూ గురువారం విద్యార్థి సంఘాల అఖిల పక్ష విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చాయి అన్ని వివరించారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలను బంద్ చేసి విద్యార్థులకు సమస్యల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేముల నాగరాజు ఏఐవైఎఫ్. ఎల్లంకి.మహేష్., తదితరులు పాల్గొన్నారు

## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.కురుమ సంఘం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట 126 డివిజన్లో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షులు పాల కృష్ణ, సెక్రటరీ కుంటి మల్లేష్, ప్రతాప్, దుర్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల కృష్ణ, కుంటి మల్లేష్ లు మాట్లాడుతూ నిజాం రాజుల దుష్పరిపాలన నుండి ప్రజలను రక్షించి నిజాములకు తొత్తులుగా మారి దొరలు దోపిడి చేస్తూ దొరలు ప్రైవేట్ సైన్యమైన రజాకార్ల కామం, రక్తదాహం నుంచి ప్రజల విముక్తి కోసం రాజీలేని పోరాటం చేసి ప్రాణాల్పరించిన దొడ్డి కొమురయ్య త్యాగధనులను మరిచిపోతే చరిత్ర క్షమించదని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్యను అమెరికాలోని చరిత్రకారులు కూడా కొనియాడుతుంటే మన ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోతుందని గర్వించారు. కడవెండి, పాలకుర్తి, దేవరుప్పుల, వీర భైరాన్ పల్లి, కూటిగల్లు, నర్మెట, ధర్మపురం తండా, మొండ్రాయి, కొలుకొండ, పరకాల, ఖిలా వరంగల్ వంటి వేల గ్రామాల నేల.. వీరుల రక్తంతో తడిసి అంగుళం అంగుళం పునీతమైందని, తెలంగాణ రైతుల పోరాట పటిమను వెయ్యి కలాలు, లక్ష గళాలు ఎలుగెత్తి కీర్తించాయిని గుర్తు చేశారు. చివరికి సాయుధ పోరాటాన్ని అణిచివేసిన సైన్యాధికారులు సైతం రైతాంగ యోధుల శౌర్యాన్ని త్యాగనిరతిని తమ రహస్య నివేదికల్లో కొనియాడితే.. ఆ పత్రాలను ఇటీవల వెలికితీసి అమెరికాలోని ఫెయిర్ ఫీల్డ్ యూనివర్సిటీ 'ఫ్రం రాజ్ టు రిపబ్లిక్' పేరుతో పుస్తకం ముద్రించిందన్నారు. ఇంత అసమాన పోరాట పటిమకు నాంది పలికిన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి ఏర్పాటు చేసిన జగద్గిరిగుట్ట కురుమ సంఘం సభ్యులకు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కురుమ సంఘం అధ్యక్షులు కౌడే నర్సింలు, సెక్రటరీ దేవరి మల్లేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మోహన్ రంగా జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం లో వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్బంగా కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ హాజరై వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి నివాళులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాపుల అభివృద్ధి కొరకు వంగవీటి మోహన్ రంగా చేసిన సేవలను ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, ఆయన అభిమానులు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి రేపాకుల శివలింగం....



ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మంవ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కనీస వేతనం 600 రూపాయలు పెంచాలని 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఈ హామీ ఇచ్చిన విధంగా 12 వేల రూపాయలు జీవన భృతి వెంటనే ఇవ్వాలి తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నేలకొండపల్లి తాసిల్దార్ కి అందజేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య లు మాట్లాడుతూ దేశంలో 60 శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు వారిలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ పెరగటంతో వ్యవసాయ కార్మికుల ఉపాధి రోజురోజుకు తగ్గుతుంది.దీంతో నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలన లో వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని అభివృద్ధిని పట్టించుకోలేదు కార్పొరేట్ ధనవంతులకు 10ఏళ్ల లో 30 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారు వివిధ రాయితీలు ద్వారా బడా పెట్టుబడిదారులకు మోడీ పాలనలో55 లక్షల కోట్లు సంపాదించారు . కానీ రెక్కల కష్టం బొక్కల పులుసుతో బతుకుతున్న కూలీలకు విద్య వైద్యం పెన్షన్లు సంక్షేమానికి తగిన నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించలేదు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రకారంగా వ్యవసాయ కూలీలకు 12,000 రూపాయలు జీవన భృతి అమలు చేయాలంటే వ్యవసాయ కార్మికులందరూ సంఘటితంగా పోరాడి సాధించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాస్ మండల కార్యదర్శి చి (రా భిక్షం, పగిడికత్తులవెంకటేశ్వర్లు దామల్లరామదాసు, కూరపాటివెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

## నీట్ పరీక్షల లీకేజీ పై సమగ్ర విచారణ చేపట్టాలి

-ఎస్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాలు


ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 04/07



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో నీట్ నెట్ పరీక్షల లీకేజీ పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ %చీూఖ×% విద్యార్థి సంఘాలు ఈరోజు దేశవ్యాప్తంగా స్కూల్లు కాలేజీలపై బందుకు పిలుపునిచ్చాయి శాయంపేట మండలం %చీూఖ×% అధ్యక్షులు మారపల్లి రఘువర్మ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ %చీూా% ను రద్దు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు గత ఐదేళ్లలో 65 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయని దీనిపై పార్లమెంట్లో మోడీ చర్చించి న్యాయం చేయాలని కోరారు లీకేజీ తో విద్యార్థులు నష్టపోయారని వారికి న్యాయం జరగాలని ప్రభుత్వ,ప్రైవేటు స్కూల్లో మరియు కాలేజీలు వెళ్లి బంద్ ప్రకటించడం జరిగింది . ఈ కార్యక్రమంలో %చీూఖ×% మండలం ఉపాధ్యక్షుడు కొమ్ముల వెంకటేష్, బిట్టు, కోల లక్ష్మణ్ ,సన్నీ, చరణ్ %చీూఖ×% ప్రణయ్ మండల కమిటీ పాల్గొనడం జరిగింది.

## నీట్ పరీక్షల లీకేజి పై విచారణ చెయ్యాలని విద్యాసంస్థలు బంద్

ప్రజా గొంతుక న్యూస్ జులై 4/యాదాద్రి



ఆత్మకూర్ మండల కేంద్రంతో మరియు గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థల హెడ్ మాస్టర్ లకు వినతి పత్రం ఇచ్చి బంద్ చేయడం జరిగింది.ఈ సందర్బంగా విద్యార్థులతో ఎన్ ఎస్ యు ఐమండల అధ్యక్షుడు మరియు ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షుడు లోడి మహేష్ గార్లు మాట్లాడుతూ నీట్, పేపర్ లీకులకు కారణమైన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా మూతపడుతున్న ప్రభుత్వ పాఠశాలలను ఆపాలని కోరుతూ ఈరోజు ఎన్ ఎస్ యు ఐ మరియు అఖిల పక్ష విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చాయి అన్ని వివరించారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలను బంద్ చేసి విద్యార్థులకు సమస్యల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు గద్దం హరీష్ గౌడ్ చేపూరి సోమేశ్వరసాయి,కందాడి మధు ,ఎలిమినేటి సాయి బొంగు హర్ష దిగొజు భరత్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు డబల్ బెడ్ రూమ్ లలో సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు చేయాలి.




ప్రజా గొంతుక న్యూస్ జులై 4/యాదాద్రి

ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్లలో బహిర్భూమికి వసతులు లేవని వెంటనే సెప్టిక్ ట్యాంకర్ నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్లలో ఉన్న సమస్యలను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పర్యటించి అక్కడ నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్లలో నివాసం ఉంటున్న మహిళలు బహిర్భూమికి వెళ్ళడం కోసం పాతకాలం పద్ధతులలో చెట్లు వెతుక్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయడం, డ్రైనేజీనీ నిర్మించడం కనీస బాధ్యతని అయినా ప్రభుత్వాలు విస్మరిచ్చాయని విమర్శించారు.కరెంట్ తీగలను ఇంటికి కిటికీలకు అనుకునే పద్ధతులు నిర్మాణం చేశారని ఫలితంగా వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు .ఇంటికి కిటికీల ప్రేమలున్నాయి తప్ప గ్లాస్ లు గానీ,చెక్కలు గాని లేవని రాత్రి వేళలో అన్నం ప్లేట్లలో పురుగులు నిండుతున్నాయని నివాసం వుంటున్నవారు ఇబ్బందుల పడుతున్నారని తెలియజేశారు తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని హెచ్చరించారు



సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ,మండల కమిటీ సభ్యులు చెర్కు మల్లేశం, గుండబోయిన స్వామి , తుమ్మల సత్యనారాయణ రెడ్డి, నాయకులు కందడి వెంకట్ రెడ్డి కమల్,రితీష్ ,డబల్ బెడ్ రూమ్ లలో నివాసం ఉంటున్న గర్దాసు లింగయ్య, లక్ష్మి మాంద్ర మహేందర్ ,సంతోష, రచ్చ రమేష్, భాగ్యమ్మ, కొంగర పరిసరాములు ,వేముల నరసింహ, పుష్ప, అంగడి యాదగిరి , వేముల నరసింహ, భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ గ్లోబల్ ఛాంపియన్ ఆధ్వర్యంలో రజక కుటుంబాల ఉపాధికి చేయూత



ప్రజాగొంతుక న్యూస్ హుజూర్నగర్

రాయల్ గ్లోబల్ ఛాంపియన్స్ హైదరాబాద్ సహకారంతో హుజూర్ నగర్ పట్టణంలోని నిరుపేద రజక కుటుంబాలకు షిరిడి సాయిబాబా మందిరం చైర్మన్ త్రిపురమళ్ళ అంజయ్య చేతుల మీదుగా గ్యాస్ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా త్రిపుర మల్ల అంజయ్య మాట్లాడుతూ రోటరీ గ్లోబల్ ఛాంపియన్స్ హైదరాబాద్ వారి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ నిరుపేద కుటుంబాలైన చెరుకు రామారావు గండారపు వెంకటేశ్వర్లకు గ్యాస్ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా దేవాలయం ప్రధాన కార్యదర్శి హుజూర్ నగర్ మున్సిపాలిటీ 4 వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు చేపూరి అనంత రాములు డోర్నాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## "గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి"

ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి



ఆత్మకూరు మండల పరిధిలోని కూరేళ్ల గ్రామంలో కాంగ్రెస్ నేత , అనుభవ గ్రామీణ వైద్యులు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు , ఆర్ ఎం పి వైద్యులకు గుర్తింపు కోసం సిఫార్సులా అంటూ హేళనగా మాట్లాడిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ దీన దయాల్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఇలాంటి వ్యాఖ్యలను పత్రిక ముఖంగా ఖండిస్తున్నామని అన్నారు . గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ప్రొఫెసర్ కోదండరామ్ సహకారంతో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామీణ వైద్యులకు , ఆర్ ఎం పి లకు గుర్తింపు పత్రాలను ఇవ్వాలని మరియు రాష్ట్రంలో జరుగుతున్న తనిఖీలను , దాడులను ఆపాలని గ్రామీణ వైద్యులకు మద్దతుగా నిలిచిన కోదండరామ్ ని కూడా కించపరుస్తూ మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాని అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి వారిని కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రులను , శాసన సభ్యులను , శాసన మండలి సభ్యులకు విజ్ఞప్తి చేశారు .

# జడ్పిటిసి,ఎంపీపీ,ఎంపీటీసీ లను ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇన్చార్జి/జులై 07:-

వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీ లు ఐదు సంవత్సరాలు తమ రాజకీయ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చి నేటికి ఐదు సంవత్సరాలు నిండి పదవి కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వారందరికీ పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువాలతో సన్మానించిన మంత్రి నిరంజన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రాంతాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మొక్కవోని దీక్షతో పట్టుదలతో పనిచేశారని కరోనా మహమ్మారి తో రెండు సంవత్సరాలు ప్రపంచానంత తలకిందులు చేసిందని ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని అయినా ప్రజాప్రతినిధులు ధైర్యసాహసాలతో కరోనా మహమ్మారి నీ పారద్రోలి తెలంగాణ ప్రజలను కాపాడుకున్నామని తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించామని ప్రభుత్వ ఉచిత పథకాలు ప్రజలకు నిస్వార్థంగా చేర్చామని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలు మోసపోయారని రాబోయే రోజులలో తెలంగాణ ప్రజలు వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు రాష్ట్రంలో శాంతి భద్రతలు చీనిస్తున్నాయని కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతూ గ్రామాలలో శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తున్నారని ప్రభుత్వ అదికారులు అధికార పార్టీకి చెందిన వారు చెప్పినట్లు ప్రతిపక్షాలపై ప్రతిపక్ష కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ అమాయక పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు చట్టపరిధిలో తమ పరిధిలో నీతి నిజాయితీగా వ్యవహరించాలని అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలికి మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే జరగబోయే పరిణామాలకు సంబంధిత అధికారులు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు లక్ష్మీ పల్లి బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి నెలలు గడుస్తున్న ఈనాటి వరకు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదు ఈ హత్య వెనుక ఎంత పెద్ద నాయకులు ఉన్నా క్షమించేది లేదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం జరిగింది ప్రతి కార్యకర్త అధైర్య పడవలసిన అవసరం లేదు రాబోయే రోజులలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గుర్తిస్తారని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో చేసినంత అభివృద్ధి ఏ పార్టీ చేయలేదని కాబట్టి కార్యకర్తలు ఆత్మస్థైర్యంతో పనిచేయాలని వారికి ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి గారు తెలిపారు




# 8000 రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ వితరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూజారి గూడెం నందు కీ. శే. పెద్దాడ సత్యం జ్ఞాపకార్థం వారి శ్రీమతి పెద్దాడ సుశీల, కుమార్తె రాధ 8000/- రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని మారుమూల గ్రామలకు చెందిన అనగా సి.జి నుండి ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులకు వితరణ చేశారు.ఈ కార్యక్రమలనకు చర్ల నోడల్ ఆఫీసర్ పి.వీ. రమణ,పాఠశాల ప్రధానోపాధ్యాడు సిహెచ్. వేణు గోపాలం, సహెూపాధ్యాయులు.రాజేశ్వరి ఎస్.రామారావు.ఈ.చంద్రయ్య ఇతరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అచ్చంపేట :-

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంధు విజయవంతమైనదని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థ0 సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అన్నారు.అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ ,ప్రవేట్ పాఠశాలలు కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ కావడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్,ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు సయ్యద్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని వారు అన్నారు.నూతన విద్య విధానాన్ని (ఎన్ఈపి) నీ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.నీటి పరీక్ష బాధ్యులైన విద్యార్థులకు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష ని రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష ని కోల్పోయిన విద్యార్థులకి మళ్లీ పరీక్ష నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.పేపర్ లీకేజ్ చేసిన వ్యక్తులని తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో విద్యారంగంలో కాషాయకరణ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువజన నాయకులు పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు.దేశంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారాన్ని నియంత్రించడానికి విద్యార్థులు యువకులు, ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.నీట్ పైన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నబీజేపీ ఎంపీ,ఎమ్మెల్యేలు మాట్లాడాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో తిరగనీయబోవని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ తాలూకా అధ్యక్షులు మహేష్ ఎన్.ఎస్.యు.ఐ తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్, తాలూకా వర్కింగ్ అధ్యక్షులు వినోద్, తాలూకా ప్రధాన కార్యదర్శి సోహెల్, ఎస్ఎఫ్ఐ తాలూక ఉపాధ్యక్షులు సుల్తాన్, నాయకులు నవీన్, తిరుపతి, ఎం.డి ఖాజా,అరుణ్, లింగేష్,ఫయాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దొడ్డి కొమురయ్య 78వ వర్దంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రం లో గురువారం రోజున దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని కురుమ సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ మాట్లాడుతూ ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం మహిళల పై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ఆనాడు ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య ముందుండి పోరాడి నిజాం సైనిక రజాకార్ల తుపాకుల గుండ్లకు ఎదురొడ్డి నిలిచి బలై సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆ విప్లవ వీరున్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేత మహిళలపై దాడులు వివిధ సమస్యలపై ప్రజలను చైతన్యం చేసి రాజకీయంగా ఆర్థికంగా ఎదిగి రాజ్యాధికారం సాధించినరోజే ఆ విప్లవ వీరుని ఆశయాలు సాధించిన వాళ్ళం అవుతాం అన్నారు. కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆలే నాగరాజు కురుమ జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నరసింహ కురుమ మండల అధ్యక్షులు కొండే శ్రీశైలం కురుమ నాయకులు కడగంచి చలమంద రాజు కురుమ రాజేష్ కురుమ నారి బాలరాజు కురుమ చిన్నం శివశంకర్ కురుమ డోకె వెంకటేష్ కురుమ నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

భువనగిరి జూలై 4 ప్రజా గొంతుక ప్రతినిధి

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని భువనగిరిలో ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గురువారం భువననగిరి జగదేవపూర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి జిఎంపియస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి,వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్న క్రమంలో జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించాలని అన్నారు.ఆనాడు హైదరాబాదు సంస్థానంలో భూస్వాములు,పటేల్,పట్వారీలు ప్రజలపై నిర్బంధంగా భూమి శిస్తు వసూళ్లు,వెట్టి చాకిరికి వ్యతిరేకంగా మట్టి మనుషులు సైతం మరతుపాకులు చేతబట్టి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల వీర గాథలను పాఠ్యపుస్తకాల్లో ముద్రించి భావ తరాలకు అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ మాటూరు బాలరాజు,ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ డైరెక్టర్ బండారు నర్సింహ్మ,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ,ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం,సహాయ కార్యదర్శులు ఎల్లముల సత్యనారాయణ,కొండె శ్రీశైలం,మద్దెపురం బాలనర్సింహ్మ,జిల్లా కమిటి సభ్యులు పాక జహంగీర్,రేకల శ్రీనివాస్,మన్నెబోయిన రాజలింగం, తెల్దారి మల్లేష్,ఎల్లముల వెంకటేష్, గజ్జి పాండు,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్,జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్,కడగంచి చలమంద రాజు,బండారు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




# నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

కీ.శే.చిదురాల వెంకటయ్య చూపు సజీవం
అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు
నేత్రాలను సేకరించిన ఎల్వీపీ టెక్నీషియన్ నరేందర్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణానికి చెందిన చిదురాల వెంకటయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందడం జరిగింది.వారి సమీప బంధువు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి అయిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు వారికి నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో,కరీంనగర్ జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో,వరంగల్ ఎల్వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీపీ ఐ బ్యాంక్ కి పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కోడండ్లు కృష్ణమూర్తి-రాధిక,భాస్కర్-జ్యోతిలకు,కూతుర్లు అల్లుండ్లు భాగ్యలక్ష్మి,(కీ.శే.రాజన్న),రమాదేవి సుధాకర్ కు,అవగాహన కల్పించిన డీలర్ వెంకన్నకుసదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధుమిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్

నీట్ పరీక్ష మరల నిర్వహించాలి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

%చీజుజు% మరియు %చీజు% పరీక్షల ప్రశ్న పేపర్ల లీకేజీలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ లో భాగంగా హుజురాబాద్ మండలం మరియు, జమ్మికుంట మండల వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ , ఏ ఐ ఎస్ ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పొడిశెట్టి అఖిలాష్,, జిల్లా కార్యదర్శి అఖిలాష్, గాలిబ్ నరేష్, పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి కెంసరపు రవితేజ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ల లికేజ్ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తి స్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు రోహిత్, రాహుల్, సన్నీ , నాగా, సందీప్, కార్తీక్, నితిన్, అభిలాష్, నరేష్, వంశీ, రంజిత్, సందీప్, సోహేల్, తదితరులు పాల్గొన్నారు.





## ఆత్మీయ సన్మాన వీడ్కోలు సమావేశము

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లా ప్రజా పరిషత్ జనగామ కార్యాలయం లో జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రాదేశికసభ్యుల పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి గిరబోయిన భాగ్యలక్ష్మి అద్యక్షతన ఆత్మీయ సన్మాన వీడ్కోలు సమావేశము నిర్వహించారు.జిల్లా ప్రాదేశికసభ్యులు మరియు మండల పరిషత్ అద్యక్షులను గౌరవంగా పూల మాలలు,మేమొంటోలతో సత్కరించనైనది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రాదేశిక సభ్యులు వారి యొక్క 5 సం.ల పదవీ కాలంగురించి ఒకరి ఒకరిగా తమరి అనుభవాలను గుర్తుచేసుకుంటూ మాట్లాడినారు.శ్రీమతి గిరబోయిన భాగ్యలక్ష్మి,చైర్ పర్సన్,జిల్లా ప్రజా పరిషత్, జనగామ మాట్లాడుతూ వారి పదవీ కాలంలో జిల్లా అభివృద్ధికిసహకరించిన ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు ధన్యవాదములు తెలియజేసినారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ యం.డి.రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె. అనిల్ కుమార్,ఉప ముఖ్యకార్యనిర్వహణ అధికారి శ్రీమతి డి.సరిత,జిల్లా ప్రజా పరిషత్ జనగామ కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజారాం



ప్రజా గొంతుక న్యూస్ జులై 4/యాదాద్రి

ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా రాజారాం బాధ్యతలు స్వీకరించారు . ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజారాం కు మండల పరిషత్ అధికారులు , సిబ్బంది స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ లోకేష్ రెడ్డి , ఎం పి ఓ పద్మావతి , సీనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్ , ఏ పి ఓ రమేష్ , టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీశైలం , మల్లేషం , నిర్మల , పంచాయితీ కార్యదర్శులు బాలరాజు , నవీన్ , రమేష్ , జన రంజన్ , కంప్యూటర్ ఆపరేటర్లు మజీద్ , శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు .



## పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్:-

బైరెడ్డి రామిరెడ్డి %ం/శీ% వెంకటరెడ్డి వయస్సు 83 సం"లు అతనికి గత ఆరు సంవత్సరాల నుండి పక్షవాతం తో బాధ పడుచు మరియు షుగర్ బీపీ అలాగే 20 రోజుల క్రితం కళ్ళు తిరిగి కింద పడగ నడుముకు బలమైన గాయం అయింది మరియు పక్షవాతం తగ్గనందున జీవితం పై విరక్తి చెంది బిడ్డ ఇంట్లో నుండి జమ్మికుంటకు వచ్చి గడ్డి మందు కొనుక్కొని పాత వ్యవసాయ మార్కెట్ లోనికి వెళ్లి 03-7-2024 రోజున సుమారు మధ్యాహ్నం 01:00 గంటకు గడ్డి మందు తాగినాడు అని రఘు అనే అతడు 100 నెంబర్ కు ఫోన్ చేయగా పోలీసు వారు వచ్చి తెలుసుకోగా కాపులపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి రామిరెడ్డి నాకు ఫోన్ ద్వారా తెలుపగా వెంటనే వచ్చి జమ్మికుంట సివిల్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లడం జరిగింది చికిత్స పొందుతూ రాత్రి 8 గంటలకు చనిపోయినాడు మా తండ్రి మరణం పై ఎవరిపై ఎటువంటి అనుమానం లేదు మా తండ్రి పక్షవాతం మరియు నడుము నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగినాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనది.

## డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలి



రాష్టంలో మెగా డిఎస్సి ని వెంటనే నిర్వహించాలి
గ్రూప్ 2,3 పోస్టులు పెంచాలి
బిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డం పవన్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:
బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా జిల్లా కమిటీ విజయ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డం పవన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి మెగా డీఎస్సీని నిర్వహించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీఎస్సీ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షలు వాయిదా వేసి రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించి న్యాయం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ ఉద్యోగాలు తక్కువ వేయడం చాలా బాధాకరమని తక్షణమే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా గ్రూప్ 2,3 ఉద్యోగాలను ఎక్కువగా కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. లేనియెడల బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సింహాద్రి,వెంకటేష్,సంతోష్, గణేష్,ప్రణయ, భాను కుమార్ శివ,జగ్గు రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంథని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో దొడ్డి కొమరయ్య , స్వామి వివేకానంద వర్ధంతి మరియు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాలు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 4

రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం మేరకు దొడ్డి కొమరయ్య , స్వామి వివేకానంద వర్ధంతి మరియు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. దొడ్డి కొమరయ్య , స్వామి వివేకానంద, అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ, జిల్లా కార్యదర్శి జనగామ నరసింగరావు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పర్శవెన మోహన్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ జి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మంథని సురేష్,బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ నాయకులు మాజి సర్పంచ్ దొరగోర్ల శ్రీనివాస్, కవేటి సమ్మయ్య,మంథని శ్రీనివాస్,ఎరుకల సురేష్, , కందుకూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని పాదయాత్రలి



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

ఆత్మకూరు ఎం: ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారికి మంత్రి ఇవ్వాలని కోరుతూ కప్రాయిపల్లి నుండి యాదగిరి గుట్ట వరకు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టిన కప్రాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో అయిన వారు పట్టించుకోని పరిస్థితులలో అన్ని తానై అధికారం లేకపోయినా తన బీర్ల ఫౌండేషన్ తరపునా గడప గడపకు నిత్యావసర సరుకులు, ఉచిత అంబులెన్స్ , గ్రామాలలో వాటర్ ఫిల్టర్ లు మొదలైన సౌకర్యాలు కల్పించిన గొప్ప మనసున్న బహుజన బడుగు బలహీన వర్గాల నాయకుడు ఆపద్భాందవుడు బీర్ల అయిలయ్య గారికి అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ నేడు మా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కప్రాయిపల్లి నుండి యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి పాదాల చెంతకు పాదయాత్ర చేపట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, బాషబోయిన పాపయ్య, బండ అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటిసి శ్రీరాం శ్యామ్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:
హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి పి సి సి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి కి విష్ణువర్ధన్ రెడ్డి స్వయాన సోదరుడు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట జడ్పీటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ పట్టణంలోని కృష్ణారెడ్డి నివాసానికి చేరుకొని మృతుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పత్తి కృష్ణారెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ విష్ణువర్ధన్ రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు . అతి చిన్న వయసులోనే గుండెపోటు రావడం బాధాకరమని విష్ణువర్ధన్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నట్లు జడ్పీటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్.చల్లూర్ మాజీ సర్పంచ్ మహేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ లింగారావు, ఫిషరీస్ కోపరేటివ్ మెంబర్ జిల్లా మెంబర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 4

దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలిమంథని నియోజకవర్గ కేంద్రంలో యాదవ సంఘం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగా సాయుధా పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళు లార్పించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కొరకు నిరంతరం పోరాడి పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక దొడ్డి కొమురయ్య అని అన్నారు.సాయుధా రైతంగా పోరాట వీరుడు తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య అని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధా రైతంగా పోరాటంలో 40 వేల ఎకరాలను భూ స్వాముల నుండి లాక్కొని పేద ప్రజలకు పంపిణి చేశారని గుర్తు చేశారు.నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.ఈ నిజం విముక్తి పోరాటంలో 10 వేల మంది అమరులయ్యారు.సాయుధా పోరాటంలో శిక్షణ శిబిరాలను నిర్వహించి ప్రజలను సమయాత్తం చేశారు.పేద ప్రజల కొరకు నిరంతరం పోరాటం చేశారాని తెలిపారు.దొడ్డి కొమురయ్య యొక్క జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలల్లో చేర్చాలని కోరారు.వారి యొక్క సేవలు త్యాగం చిరస్మరణీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు కన్నెబోయిన కిష్ట స్వామి,మంథని డివిజన్ నాయకులు మాదరబోయిన కిషన్,బావు రవి, ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్,బూడిద తిరుపతి,బెజ్జంకి డిగంబర్,మంథని కిష్టా స్వామి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో మాఫియాను తలదన్నేలా పేదల బియ్యం ఇతర రాష్ట్రాలకు తరులుతున్నాయి



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 4

మంథని లో గత పది సంవత్సరాల నుండి బియ్యం దందా జోరుగా ముంబై డాను లను మించి పెద్ద ఎత్తున అనుచర వర్గాన్ని తయారు చేసుకొని మంథని నుండి మహారాష్ట్రకు తరలిస్తున్న పేదల బియ్యం మాఫియాను తలదన్నే విధంగా కోట్లాది రూపాయలు సంపాదిస్తూ అడ్డు వచ్చిన వారిని మభ్యపెట్టి వినకపోతే కిరాయి గుండాలతో బెదిరింపులు, దాడులకు సైతం తేగబడుతున్న బియ్యం మాఫియా డాన్. మంథని చుట్టుపక్కల సమీప ప్రాంతాలలో బియ్యం నిల్వల గోదాం ఏర్పాటు చేసుకొని అధును చూసి అక్రమ బియ్యాన్ని రాత్రికి రాత్రే తరలించడంలో ముందస్తుగా పైలెట్లను నియమించుకొని రెక్కి నిర్వహిస్తూ బియ్యాన్ని తరలించడం ద్వారా మరి ఏదైనా అక్రమ రవాణా జరుగుతుందో అనే అనుమానం వ్యక్తం చేస్తూ పలువురు చర్చించుకుంటున్నారు. ఎవరైనా పట్టించడానికి ప్రయత్నం చేస్తే దాడి చేసి ముందస్తుగా వెళ్లి వారే కంప్లైంట్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్, రెవెన్యూ యంత్రాంగం సైతం నిఘ కొరవడి పట్టింపు ధోరణి లేకుండా వ్యవహరించడం వలన సుమారుగా 100 మందిని నియమించుకుని పెద్ద ఎత్తున పేదల బియ్యం మహారాష్ట్రకు తరలుతున్నాయి. బియ్యం మాటున డ్రగ్స్ అక్రమ రవాణా జరుగుతుంది కావచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దయచేసి ఈ మాఫియాను కూకటి వేళ్ళతో పెకిలించాలని పలువురు కోరుతున్నారు. మంథని సురేష్కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి లైశెట్టి రాజుసీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం దృష్టికి, రాష్ట్ర సంబంధిత అధికార యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్తున్నాం. అని అని అన్నారు

# భవిష్యత్తుపై కలలు కంటున్న యువత ఆశలపై నాయకులు నీళ్లు చల్లుతున్నారు.

ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేయవలసిన నాయకులు కాలాన్ని అనవసరంగా వృధా చేస్తున్నారని%ౌ% దీనివల్ల అభివృద్ధి అనే మాటకు విలువ లేకుండా పోతున్నదని%ౌ% భవిష్యత్తుపై కలలు కంటున్న యువత ఆశలపై నాయకులు నీళ్లు చల్లుతున్నారని%ౌ% తద్వారా ఓటు అనే ఆయుధం ద్వారా తమను గెలిపించిన ప్రజలను %ౌ% యువతను మోసం చేస్తున్నట్లుగా అనేకమంది విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్%ౌ% వరంగల్ జిల్లాల మధ్యలో గల హుజురాబాద్ పాత తాలూకా అన్ని రంగాలలో ఇప్పటికే అభివృద్ధి చెందవలసి ఉండగా%ౌ% అందుకు విరుద్ధంగా ఈ ప్రాంతంలో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడం దారుణమైన విషయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ మధ్యకాలంలో హుజురాబాద్ స్థితిగతులపై ప్రత్యక్షంగా%ౌ% పరోక్షంగా దృష్టి సారించిన ప్రముఖ సామాజికవేత్త%ౌ% ఆపన్న హస్తం అందించేవాడిగా గణతికెక్కిన సబ్బని వెంకట్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగా హుజురాబాద్ ప్రాంతం నుండి ఎంతోమందికి అవకాశాలు లభించినప్పటికీ గత మూడు నాలుగు దశాబ్దాల నుండి హుజురాబాద్ ప్రాంతం సిద్దిపేట%ౌ% సిరిసిల్ల ప్రాంతాలను దాటిపోవడం లేదని%ౌ% అభివృద్ధి అనేది కొంతమంది నాయకులకే పరిమితం కాలేదు అన్న నగ్న సత్యం హుజురాబాద్ ప్రాంత ప్రజలకు యువతకు తెలిసినప్పటికీ వారు ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో విన్నకుండిపోతున్నారని సబ్బని వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు.. రోడ్లు వేయడం%ౌ% మురికి కాలువలు నిర్మించడం%ౌ% రేషన్ బియ్యం అందించడం%ౌ% పింఛన్లు పంపిణీ చేయడం వరకే నాయకులు పరిమితం అవుతున్నారని%ౌ% నాయకులు లేకుండా ప్రభుత్వ అధికారులు ఈ పనులన్నింటినీ చక్కబెడతారన్న విషయం నాయకులు గుర్తిస్తే మంచిదని సబ్బని అభిప్రాయపడ్డారు.హుజరాబాద్ నియోజకవర్గంలో వైద్య పరంగా అవసరమైనన్ని సౌకర్యాలు లేవని%ౌ%. విద్యాపరంగా ఉన్నతమైన కళాశాలలు కూడా లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఇతర జిల్లాలకు తరలిపోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని%ౌ% ఈ ప్రాంతంలో ఏ ఒక్క వృత్తి విద్య కోర్సులను ప్రవేశ పెట్టకపోవడం శోచనీయమని%ౌ% కనీసం కుటీర పరిశ్రమలనైన స్థాపించినట్లయితే ఈ ప్రాంతానికి చెందిన వందలాదిమంది యువతకు ఉపాధి దొరుకుతుందన్న నగ్న సత్యాన్ని ఈ ప్రాంత పాలకులు గుర్తించకపోవడం మరి దారుణమని సబ్బని వెంకట్ అభిప్రాయపడ్డారు. ప్రజల ఓట్ల ద్వారా పదవులు చేపడుతున్న నాయకులు ఐదేళ్ల సమయాన్ని వృధా చేస్తున్నారని%ౌ% అక్కరకు రాని విషయాలను తెరమీదకు తెచ్చి కలుషితమైన రాజకీయాలు చేస్తున్నావిషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని పాలకులు విస్మరించకూడదని ఆయన హితకు చెప్పారు. ఉదాహరణకు హుజురాబాద్ తో సంబంధంలేని బూడిద రాజకీయాన్ని రగిలించడం ద్వారా గత కొన్ని వారాలుగా ఈ ప్రాంతంలో వాతావరణాన్ని కూడా కలుషితం చేసిన పేరు ఈ ప్రాంత నాయకులకే దక్కుతుందని ఆయన విమర్శించారు. ఇలాంటి అక్కరకురాని విషయాలను తరచుగా తెరమీదకు తెచ్చి సమయాన్ని వృధా చేస్తున్నారని%ౌ% మనకన్నా ఎంతో వెనుకబడి ఉన్న ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతుండగా హుజురాబాద్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా తయారవడం నిజంగా ఈ ప్రాంత ప్రజలు యువత చేసుకున్న పాపమేమో అని సబ్బని వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. తన దృష్టిలో ఇలాంటి తప్పిదాలు ఏ ఒక్కరో%ౌ% ఏ ఒక్క రాజకీయ పార్టీయో చేస్తున్నట్లుగా తాను విమర్శలు చేయడం లేదని%ౌ% ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులేనని ఆయన అన్నారు.. వాస్తవానికి ప్రతి మండల కేంద్రంలో విద్యాపరంగా%ౌ% వైద్యపరంగా అన్నివసతులను కల్పించవలసిన బాధ్యత పాలకులపై ఉందన్న విషయం ఇకనైనా గమనిస్తే మంచిదని ఆయన హితవు చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రానికి కూతవేటు దూరంలో రైల్వే కనెక్టివిటీ గల జమ్మికుంట%ౌ% ఇల్లంతకుంట ప్రాంతాలు ఉన్నాయని%ౌ% అవసరమైనంత మేరకు ల్యాండ్ బ్యాంకు కూడా సమృద్ధిగా లభించే అవకాశం ఈ ప్రాంతంలో ఉందన్న విషయాన్ని పాలకులకు తెలుసని%ౌ% ఇప్పటికైనా ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి మెడికల్ కళాశాలను.. కొద్ది పరిశ్రమలను ఈ ప్రాంతంలో నెలకొల్పే విధంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని%ౌ% ఒకవేళ వరంగల్ కరీంనగర్ జిల్లాల మధ్యలో గల హుజురాబాద్ నే అభివృద్ధి చేయదలచుకుంటే ఆ దిశగానైనా పాలకులు ముందడుగు వేయవలసిన అవసరం ఉందన్నారు. ఉన్నత విద్యా సంస్థలు%ౌ% పరిశ్రమలు నెలకొల్పినట్లైతే పరోక్షంగా%ౌ% ప్రత్యక్షంగా అనేకమందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని%ౌ% తద్వారా ఈ ప్రాంతం రెవెన్యూ పరంగా కూడా మరింతగా పుంజుకుంటుందని సబ్బని అభిప్రాయపడ్డారు. నాయకులకు దూరదృష్టి ఉండాలి తప్ప తాత్కాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయవద్దని.. జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి పనులు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని%ౌ% ఆ దిశగా హుజురాబాద్ ప్రాంత నాయకులు ఆలోచనలు చేయాలని సబ్బని వెంకట్ విజ్ఞప్తి చేశారు. కళలకు%ౌ% క్రీడలకు%ౌ% మేధావులకు.. రాజకీయ దురందరులకు%ౌ% సాహిత్య ప్రియులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన హుజురాబాద్ పాత తాలూకా అభివృద్ధిలో మాత్రం అందనంత దూరంలో ఉండడం ప్రతి హృదయాన్ని కలచివేస్తుండడం ఎంతైనా బాధాకరమని ఆయన తన మనోవేదనను వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో విస్తారమైన వనరులు ఉన్నప్పటికీ నాయకులు వాటిని ఏమాత్రం సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని%ౌ% ఎలాంటి వనరులు లేని ప్రాంతాలు అభివృద్ధి పరంగా కళ్ళ ముందు శరవేగంగా దూసుకుపోతున్న వైనాన్ని హుజురాబాద్ పాత తాలూకా నేతలు గమనిస్తే మంచిదని సబ్బని వెంకట్ అభిప్రాయపడ్డారు.

## జాతీయ సంఘట్టణ మంత్రి బిఎల్ సంతోష్ ని కలిసిన మారుతి కిరణ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతీ కిరణ్ బూనేటి ఢిల్లీ కేంద్రంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సంఘట్టణ మంత్రి బిఎల్ సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా మారుతి కిరణ్ బూనేటి భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఉన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో బీజేపీ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు,కార్యచరణపై సంతోష్ జీ దిశానిర్దేశం చేశారు.

## అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి నీ కోరడం జరిగింది.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారి ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి ని కోరడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా నిధులు మంజూరు అయ్యేలా చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నగంటి మల్లన్న. మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి. కౌన్సిలర్లు బొంగోని వీరన్న. ఎలగందుల సరూప .శ్రీహరి పిట్టల శ్వేతా రమేష్. పొన్నగంటి సారంగం. పొనగంటి రామ్మూర్తి. బిట్ల కళావతి మోహన్. గుల్లి పులమ్మ మొగిలి. కుతాడి రాజన్న .దేశిని రాధా సదానందం.దిడ్డిరాము .రవి కంటి రాజు. తదితరులు పాల్గొన్నారు

## భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్



“వేరే వ్యక్తితో ఫోన్లో మాట్లాడుతున్నావ్ అంటూ నిత్యం వేధింపులకు గురి చేయగా మానసికంగా కుంగిపోయిన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన జమ్మికుంట పట్టణ పరిధిలోని మారుతి నగర్ లో చోటుచేసుకుంది. జమ్మికుంట టౌన్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన మారుమూళ్ల పద్మ, లక్ష్మయ్య దంపతుల కూతురు కావ్య(28) ను అదే మండలం ఎలబాక గ్రామానికి చెందిన జీడి రాజు అనే వ్యక్తికి ఇచ్చి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. కాగా గత మూడుసంవత్సరాలుగా రాజు, కావ్య దంపతులు పట్టణంలోని మారుతి నగర్ లో ఉంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం కావ్య ను భర్త రాజు ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నావ్ అంటూ అనుమానం పెంచుకొని కొట్టాడు. ఈ విషయంపై పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ కూడా నిర్వహించారు. తన బిడ్డను రాజు ప్రతిరోజూ ఏదో ఒక విషయంలో అనుమానిస్తూ చనిపోమంటూ వేధించటంతోనే జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.”

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



ఎస్సై జి.అశోక్ రెడ్డి
ప్రజా గొంతుక ఓదెల :

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోత్కపల్లి గ్రామము లో పెద్దపల్లి డి.సి.పి.ఏసిపి కృష్ణ. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఎస్సై జి.అశోక్ రెడ్డి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మైనర్ బాలికల పై లైంగిక వేదింపులకు పాల్పడితే పోకసో (ది ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ ఆఫెన్సెస్ యాక్ట్) ప్రకారం భారీ శిక్షలు పడుతాయి అని, పోకసో చట్టం ప్రకారం శిక్షలు కటినంగా ఉంటాయి జీవిత కాల శిక్ష మరియు ఉరి శిక్ష పడుతుంది అని అదే విధంగా మహిళల పై లైంగిక వేదింపులకు పాల్పడితే కనీసం పది సంవత్సరాలు, గరిష్టంగా జీవిత కాల శిక్ష, ఉరి శిక్ష పడుతుంది అని తెలుపుతూ తమ పిల్లలను ఎల్లప్పుడూ నేరస్థల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని పిల్లలను స్కూలుకు తీసుకెళ్లేటప్పుడు మరియు తీసుకొని వచ్చేటప్పుడు తప్పకుండా తల్లిదండ్రులు లేదా ఇంటి పెద్ద వారు జాగ్రత్త వహించాలి అని ఎవరైనా తమ పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మరియు చూసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసినారు అంతేకాక తమ తమ గ్రామాలలో గంజాయి సేవించే వారి వివరాలను మరియు మద్యం తాగి రోడ్ల మీదికి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలగజేయు ఆకతాయిల గురించిన సమాచారం పోలీసులకు ఇవ్వవలసిందిగా అట్టి సమాచారము ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలియజేశారు.

## కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తహాశీల్దార్ కి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల బిజెపి మహిళామోర్చ అధ్వర్యం లో తహాశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండల మహిళామోర్చ అధ్యక్షురాలు రేవెళ్ళి స్వప్న మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8నెలలు పూర్తి అయింది. ఇప్పటి వరకు ఇచ్చిన ఒక్క హామీ ఇచ్చి మిగతా హామీలు కూడా అమ్మలు చేయలేదనీ మహిళలకి ఎన్నో హమిలిచ్చి గద్దెనిక్కి హమీలని గాలికి వదిలేసిందనీ. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీజేపీ మహిళామోర్చ పెద్ద యెత్తున ఉద్యమం చేస్తాం అని అన్నారు.కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నూనే మాధవి ,మండల ప్రధాన కార్యదర్శి బర్మా నాగమణి మండల కార్యదర్శి మధగోని అనితా బీజేపీ నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, శివారెడ్డి,బిజెవైఎం మున్సిపాలిటీ అధ్యక్షుడు చింతకింది కిషోర్ తధితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా సాగుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలలో దోపిడి ఎం ఈ వో కి వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకిర్// నల్లగొండ జిల్లా//



నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల్ ఎంఈవో కి ఫిర్యాదు చేయడం జరిగింది శ్రీ చైతన్య నారాయణ కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్లో జరుగుతున్న దోపిడీ నీ అరికట్టాలని మా వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ ద్వారా వారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.వారు మాతో మాట్లాడుతూ కచ్చితంగా నారాయణ శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్ మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మా వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ కి పూర్తిగా సపోర్టుగా నిలబడతామని వారు మాతో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సభ్యులు.పొడుగు వెంకటేశ్వర్లు,శైలజ అరుణ నాగమణి ,సంధ్యారాణినాగరాజు,గణేష్. పాల్గొనడం జరిగింది.

## ఐఐటి ఫలితాల్లో వెలిసిన ఆణిముత్యం అనూష

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన పందుల బాలరాజ్ సువర్ణ దంపతుల కుమార్తె పందుల అనూష కోయలగూడెం హైస్కూల్ కి చెందినవిద్యార్థిని బాసర ఐఐటి ఫలితాలలో ప్రతిభ కనబరిచిసీటు సాధించింది.ఈ సందర్భంగా అనూష తల్లి దండ్రులు మాట్లాడుతూ ఐఐటిలో సీటు సాధించడంతో పాటు పదవ తరగతి (ఎస్ఏస్సి) ఫలితాలలో10/10పాయింట్లు సాధించిందని అన్నారు. అనూష కు ఐఐటి లో సీటు రావడం ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.

## బంద్ విజయవంతం,

ప్రజా గొంతుక ఓదెల :



ఓదెల మండల పరిధిలో బంద్ విజయవంతం,ఎన్ ఎస్ యు ఐ మరియు ఐక్య విద్యార్థి కార్యాచరణ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది, ఈ సందర్బంగా ఎన్ ఎస్ యు ఐ పెద్దపల్లి జిల్లా నాయకులు మార్క సతీష్ గౌడ్ మాట్లాడుతూ,, కేంద్ర ప్రభుత్వం నిట్ పరీక్ష రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి, అలాగే నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలి,నిట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలి,ఎన్ టీ ఏ ను రద్దు చేసి, పేపర్ లికేజి కి కారణమైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి,కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి,నిట్ పరీక్ష నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వలకు అప్పజెప్పాలని అన్నారు, ఈ కార్యక్రమం లో నాయకులు తాళ్లపల్లి సునీల్ కుమార్, మాటేటి సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పడకేసిన 'ప్రత్యేక' పాలన

గ్రామ పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేకాధికారులు
వారానికోసారి కూడా గ్రామాలకు రాని వైనం
నిధుల కొరతతో పంచాయతీలు విలవిల
పంచాయతీ కార్యదర్శులపైనే పని భారం
గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు
క్షీణిస్తున్న పారిశుధ్య నిర్వహణతో అనారోగ్యాల బారిన ప్రజలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– పల్లెల్లో ప్రత్యేకాధి కారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలు గు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం, వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్థంగా మారిపోయింది. మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు, చేతిపంపులు మరమ్మతులకు నోచుకోకపోవడం, పారిశుధ్యంపై పర్యవేక్షణ కొరవడడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఐదు నెలలుగా..ఈ ఏడాది జనవరి నెలాఖరునాటికి సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో పంచాయతీల పాలనావ్యవహారా లను చూసేందుకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమిం చింది. ప్రత్యేకాధికారుల పాలన మొదలై అయిదు నెలలవు తోంది. నిధులు లేమికి తోడు తమకున్న శాఖారపరమైన విధులే కాకుండా గ్రామాల ప్రత్యేక అధికారుల అదనపు బాధ్యతలు అప్పగించడంతో సదరు అధికారులు పల్లెలను పెద్దగా పట్టించుకోవడం లేదు. నామమాత్రంగానే పల్లెల ముఖం చూడడం లేదు. దీంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా స్థానికంగా పంచాయతీ కార్యదర్శు లపైనే మొత్తం భారం పడుతున్నది. అభివృద్ధి పనులు పడకే శాయి. మరమ్మతులు అటకెక్కాయి. ప్రత్యేకాధికారుల పాలన కు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులను సర్పంచులు వాడేసుకున్నారు. ఇప్పుడు పంచాయతీల ఖాతాల్లో ఒక్క పైసా కూడా లేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమకావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది. పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో జరగడం లేదు. గతంలో చేపట్టిన పలు పనులకే నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండడటంతో కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో పారి శుధ్యం మెరుగు పడకపోతే ప్రజలు జబ్బుల బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రామాల్లో అంటువ్యాధులు ప్రజలు తున్నాయి. డెంగీ కేసులు పెద్దసంఖ్యలో నమోదవుతున్నాయి. పారిశుధ్య చర్యలు చర్యలు తీసుకోకపోతే పరిస్థితి చేయిదాటి పోయే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మాతృశాఖకే పరిమితంగత ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభ మైంది. మండల, డివిజన్ స్థాయిలోని గెజిటెడ్ ఉద్యోగులకు మూడు కంటే ఎక్కువ పంచాయతీ బాధ్యతలు అప్పగించారు. వారికి ఇప్పటికే పనిభారం అధికంగా ఉండడంతో పంచాయతీల బాధ్యతలను చూడడంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్నా రు. ప్రధానంగా మిషన్‌భగీరథ, నీటిపారుదల శాఖల అధి కారులు అయితే తమ మాతృశాఖకే పరిమితమవుతున్నారనే ఆరోపణలున్నాయి. సొంత శాఖ విధులతో పాటు ఉన్నతాధికారులు సమీక్షలు, సమావేశాలకు హాజరుకావడం వంటి బాధ్యతలు కూడా ఉంటాయి. ఇటీవల లోక్‌సభ ఎన్నికలు కూడా జరిగాయి. ఈ విధుల భారం కూడా వారిపైనే పడింది. సెక్టోరియల్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల బాధ్యలను సైతం వారే మోశారు. ప్రత్యేకాధికారులు వారంలో కనీసం రెండు పర్యాయాలైన గ్రామాలు వెళ్లడం లేదు. ఫలితంగా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఎంపీడీవోలపై అదనపు భారం పడుతున్నది.సమస్యల చిట్టాపంచాయతీలను ప్రత్యేకాధికారులు పట్టించుకోక పోవడంతో అనేక గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మిషన్ భగీరథ పైప్‌లైన్లు చాలా చోట్ల లీకై నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు, పాడైన బోర్లను బాగు చేయించేవారు కరవయ్యారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. నర్సరీల సంరక్షణ సరిగా జరగడం లేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు దాదాపు 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం నిధులు రెండు నెలలకోసారి మంజూరవు తున్నా సరిపోక పంచాయతీలకు తిప్పాలు తప్పడం లేదు. పాలకవర్గం ఉన్న సమయంలో అప్పోసప్పో చేసి గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పూనుకునే వారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసుకునేవారు. ఇప్పుడు పంచాయతీల్లో నిధుల లేమితో ప్రత్యేకాధికారులు పట్టించుకోవడం లేదు. దీనికితోడు ప్రత్యేక అధికారుల పాలనలో రాజకీయ జోక్యం మితిమీరి పోయింది. గ్రామాలకు మంజూరైన పనుల్లో రాజకీయ పార్టీల నాయకుల జోక్యం పెరిగింది. ఆయా పనుల కు సంబంధించి ఒత్తిళ్లు తప్ప పోవడంతో అధికారులు మిన్నకుండి పోతున్నారు. నిధులకు కటకటగ్రామ పంచాయతీలు నిధుల కటకట తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. ఖాతాల్లో డబ్బులు లేక, అత్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమతమవు తున్నాయి. పారిశుధ్య కార్మికుల జీతాలు, పైపుల లీ కేజీ మరమ్మతు, బోర్ల మరమ్మతు పనులు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు వాయిదా, గ్రామాల్లో విద్యుత్ దీపాలు, నెలనెలా విద్యుత్ బకాయిలు.. ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే. నిధుల లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేకాధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ కార్యదర్శులే ఎలాగోలా కార్మికులకు జీతాలు సర్దుబా టు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో గ్రామపంచాయతీ రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అప్పు చేసి చెల్లి స్తున్నారు. పంచాయతీల ప్రత్యేకాధికారులు ఖర్చు విషయంలో లెత్తేస్తుండడంతో భారమంతా కార్యద ర్శులపైనే పడుతోంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్లమని ప్రత్యేకాధిరులు దాటవేత ధోరణిని అను సరిస్తున్నారు.మూడు విధాలుగా నిధులుపంచాయతీలకు మూడు రకాలుగా నిధులు స మకూరుతాయి. ఆస్తిపన్ను, ఎస్ఎఫ్‌సీ ఖాతా, 15వ ఆర్థిక సంఘం ద్వారా ఈ నిధులు వీటిలో ఉన్నాయి. అవి కూడా సకాలంలో చాలినన్ని సమకూరడం లేదు. పంచాయతీలకు వివిధ రకాల పన్నుల ద్వారా రాబడి వస్తుంది. చాలా గ్రామ పంచాయతీలకు ఇది కూడా చాలినంత రావడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ అయిదు వందల జనాభాకు ఒక గ్రామ పంచాయతీని చేయడంతో ఇంటి పన్నుల ద్వారా వచ్చే ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటోంది. ఆస్తి పన్ను జమ చేసుకునే ఖాతా, పన్నుల రాబడికి మించి ఖర్చులుండడంతో ఈ ఖాతా ఎప్పుడు ఖాళీగానే ఉంటోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రత్యేక నిధులు పద్నాలుగు నెలలుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఆస్తిపన్ను, ఎస్ఎఫ్‌సీ ఖాతాల్లో జమయ్యే మొత్తం ట్రెజరీ ద్వారా డ్రాచేయాల్సి ఉంటుంది. కానీ గత సర్కారు హయాంలో ఎస్ఎఫ్‌సీ నిధులు అరకొరగా విడుదల చేసింది. ఇక 15వ ఆర్థిక సంఘం నిధుల విషయానికి వస్తే.. ఇందులో కేంద్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీలకు గ్రామ జనాభా ప్రాతిపదికన జమ చేస్తుంది. ప్రతీ నాలుగు నెలలకోసారి వీటిని అందజేస్తుంది. కేవలం ఈ నిధులు మాత్రమే పంచాయతీలకు అందుతుండడంతో వీటిని ప్రత్యేక పనులకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు ఖర్చు చేయని నిధులు ఆయా ఖాతాల్లో మిగిలిపోగా మార్చిలో వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్నది.

## కేంద్రమంత్రి వీరేంద్రకుమార్ ను కలిసిన మండికారి బాలాజీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– దక్షిణ భారత కటిక్ సంఘం ఆద్వర్యంలో కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రకుమార్ ను కలిసి ఘనంగా సన్మానించారు. దక్షిణ భారత దేశంలో పూర్తిగా వెనకబడిపోయిన ఆరె కటికలను ఆదుకోవాలని ఆలిండియా కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ కోరారు. రాబోయే రోజుల్లో దక్షిణ భారతదేశంలో ఉన్న ఆరె కటికలను కలిసి వారి సమస్యలు స్వయంగా తెలుకొని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత కటిక్ సంఘం అధ్యక్షులు డబ్బికార్ శ్రీనివాసులు, తెలంగాణ ఆరె కటిక ట్రస్ట్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, ఓబీసీ సెంట్రల్ కమిటీ ఛైర్మన్ మల్కేడి భాగ్యలక్ష్మి,జేపీ రమేష్, మక్తు%శీ%కార్ సీతారాం,యాదిలాల్, సోమాజీ, మల్తు%శీ%కార్ శివాజీ,మల్లెకేడి కొండల్, రఘు చౌదరి,మల్తుంకార్ రమేష్ జీ, నాగోజీ లు తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

విలేకరుల సమావేశంలో వెల్లడించిన బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కుడ కుడ లోని సర్వే నెంబర్ 126 లో నిబంధనలకు విరుద్ధంగా ఖాళీ ఉన్న భూమికి భవనాల క్రమబద్ధీకరణ జివో బిఆర్ఎస్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులకు 58, 59 అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రావు అమలు చేశారని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు ఆరోపించారు.కుడకుడ ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 126 లో ఆక్రమించిన భూమి వద్ద గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. అక్రమార్కులకు నాటి కలెక్టర్ వెంకట్రావు వంత పాడారని, రాత్రికి రాత్రే తహశీల్దార్ లాగిన్ ను కలెక్టర్ కార్యాలయంలోపట్టాలు ఇచ్చేలా చేసి ఫేక్ ఫోటోలతో దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మార్వో, ఆర్డివో, కలెక్టర్ లు జివో ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేశారని ఆక్షేపించారు. 100 గజాల నుంచి 1900 గజాల వరకు ఎటువంటి ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండానే జివోలు ఇచ్చారని అర్ ఐ సంతకాలు లేకుండా పట్టాలిచ్చారని అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కనుసన్నలలో పనిచేసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులకు ఇళ్లు లేకున్నా జివో కలెక్టర్ జారీ చేసి పేదలకు చెందకుండా తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అప్పటి కలెక్టర్ వెంకట్రావు, ఆర్డివో, ఎమ్మార్వో లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వరుణ్ రావు డిమాండ్ చేశారు.డబల్ బెడ్ రూం కేటాయింపు లో మున్సిపల్ కమిషనర్ , కౌన్సిలర్ లు కలెక్టర్ లేకుండా డ్రా తీసి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చల్లమల్ల నరసింహ, నాయకులు అబీద్ తదితరులు పాల్గొన్నారు

## వేములూరి నరేష్ మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకంగా కృషి చేసిన వేమూరి నరేష్ గుండెపోటుతో హైదరాబాదులో అకాల మరణం చెందడం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని టిఎన్టియుసి కార్యదర్శి శీతల రోషపతి దిగ్భ్రాంతి చెందినట్టుగా తెలిపారురు చిలుకూరుమండలం కటకమ్మ గూడెం గ్రామవాసి వేమూరి నరేష్ మృతి దేహం పై మాజీ సర్పంచ్ వేమూరి నరసింహారావు నాగేశ్వరరావు శీతల రోష పతి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు భార్య లలిత ఇద్దరు పిల్లలు వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వేమూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

నీట్ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని నీట్ పరీక్ష మరియు ఎన్ టి ఏ ను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల సంపూర్ణ బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ ఎన్.ఎస్. యు.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము అభిలాష్, ఆర్ల వికిల్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీకాంత్ స్టాలిన్, సహాయ కార్యదర్శి రేణిగుంట్ల సుమన్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు సన్నీ కుమార్ లు ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ,, దేశంలో నీట్ పరీక్ష రద్దు చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టి ఏ) ను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బందులో ఎస్ఎఫ్ఐ, ఎన్.ఎస్.యు. ఐ,ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అన్ని విద్యాసంస్థలను బందు నిర్వహించడం జరిగింది. ఈ బందులో స్వచ్ఛందంగా పాల్గొని విద్యాసంస్థల బందును ప్రకటించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు అదే విధంగా విద్యార్థిని విద్యార్థులకు శ్రేయోభిలాషులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష అవకతవకల వల్ల నష్టపోయిన విద్యార్థులు ఈరోజు రోడ్లపైకి వచ్చి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దేశంలో నీటి విద్యార్థులు ఉద్యమాలు పోరాటాలు చేస్తూ ఉంటే కూడా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈరోజు విద్యార్థులు యువకులు ప్రజలు మూడోసారి ఎన్నుకున్నప్పటికీ ప్రజల సమస్యలు ఎలాగూ పట్టించుకోరు కనీసం విద్యార్థి సమస్యలైన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎందుకు విద్యార్థుల సమస్యలను తెలుసుకోలేకపోతున్నారు అని అన్నారు. ఈరోజు దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలు బలైపోతున్నప్పటికీ విద్యార్థులపై ఇంతటి చిన్నచూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు నరేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే మౌనాన్ని వీడి వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రిని భర్తరాఫ్ చేయాలని అదేవిధంగా సుప్రీంకోర్టు ద్వారా నీట్ పరీక్ష పై విచారణ జరిపించాలని వారు మండిపడ్డారు వెంటనే నీట్ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా అనేకమైనటువంటి ఉద్యమ పోరాటాలను దేశంలో ఉన్నటువంటి విద్యార్థులందరినీ ఐక్యం చేసి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యచరణ రూపొందించి దేశవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని చెప్పి విద్యార్థి సంఘ నాయకులు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఈరోజు దేశవ్యాప్త బందులో భాగంగా హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గద్దల సిద్ధార్థ్, రాహుల్,అంజి, నితిన్, అరుణ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి, రాకేష్ ,దినేష్ ,ఆజాద్

ఎన్ ఎస్ యు ఐ నాయకులు యశ్వంత్, అన్వేష్ ,అనిల్, వినయ్ ,నిఖిల్, అవాజ్ పి డి ఎస్ యు నాయకుడు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ మరియు జెడ్పిటిసి పదవీ విరమణ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రిభువనగిరి జిల్లా,చౌటుప్పల మండలం జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మరియు ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి పదవి విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలోముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.వారిని శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.రాజకీయాలలో పదవులు అనేది శాశ్వతం కాదు ఇంకా ఉన్నత స్థాయికి, ఉన్నత పదవిలో ఉంటారని తెలిపారు.

## ఘనంగా ఆలీస్ మద్దినేని జన్మదిన వేడుక



100 మంది పాస్టర్స్ కు సఫారీ సూట్స్ పంపిణి
ముఖ్య అతిధి అల్లం ప్రభాకర్ రెడ్డి
బిషప్ దుర్గం ప్రభాకర్ –హెప్సిబా

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గరిడేపల్లి మండల కేంద్రం రాయనిగూడెం గ్రామం లోని సువార్త చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో సిస్టర్ ఆలీస్ మద్దినేని ఆస్ట్రేలియా ప్రేయర్ మూమెంట్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షనీయంగా ఏ. ఆర్. స్టీవెన్సన్ పాల్గొని ఆరాధనలో నడిపించారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్గొండ మాజీ గ్రంధాలయం సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా క్రైస్తవ నాయకులు పోకల అశోక్ లు పాల్గొని వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట నుండి నాలుగు వంద మంది పాస్టర్స్ పాల్గొనగా, 100 మంది కీ సఫారి సూట్స్ అందించారు.అనంతరం కేక్ కట్ చేసి శాలువా, బొకే తో జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సువార్త చర్చ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, బిషప్ జాన్ కాంతారావు, జి. ఆర్ అబ్రాహాము, యం. సుందర్ రావు, డేవిడ్ నాయక్, రెవ. డా. అనకాలి స్టీవెన్, మిస్సెస్ దెబోరా స్టీవెన్, మిస్సెస్ మరియా దానం, రెవ. నంగునూరి జాన్సన్, నంగునూరి టెక్నా, పాస్టర్ పి. జాషువా, గుండు రామాంజనేయులు కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ యం. పి. టి. సి. సందీప్ ఉటుకూరి రాజు, ఉదయ్ బాబు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ డాక్యు మెంట్ రైటర్ :తుమ్మురుగోటి హనుమంతరావు అకాల మరణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం// నిడమనూరు//



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం నిడమనూరు లో గత 30 సంవత్సరాల నుండి సీనియర్ డాక్యుమెంట్ రైటర్ గా చేస్తున్న తుమ్మురు గోటి హనుమంతరావు ఈరోజు అకాల మరణం పొందారని చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నిడమనూరు దస్తావేజు లేఖరుల సంఘం తరపున డాక్యుమెంట్ రైటర్స్ వైద్యం నర్సయ్య, షేక్ జహంగీర్, చింతకుంట్ల గోపాల్ రెడ్డి, షేక్ షాకీర్ ,షేక్ కలీం, షేక్ ఆజాద్, యం డి,సాహెబ్ జాన్ ,నాగిళ్ళ శ్రీకాంత్, షేక్ అజహర్, మహమ్మద్ వసీం అక్రమ్ నల్లగంతుల నాగరాజు, ఎడవల్లి సంతోష్, యం డి ఉస్మాన్, ఇరుగు జాన్,పాల్గొన్నారు

## దొడ్డి కొమరయ్య ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు.

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం కామ్రేడ్ ధర్మబిక్షం భవనంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దొరలు జమీందారులు జాగిర్ దారులు అరాచకాలు, ఆగడాలను నివారించడానికి జరిగిన పోరాటంలో ఇస్నూరు జమీందార్ రామచంద్రారెడ్డి అక్క జానకమ్మ ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేస్తున్న సందర్భంలో దొడ్డి కొమరయ్య మరణించారని ఈ సాయుధ పోరాటానికి ఊతమిచ్చి మొదటి అమరుడు గా చరిత్రకి ఎక్కారని ఆయన అన్నారు. నేటి విద్యార్థి యువకులు ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పాలన అందించాలని నాటి పాలకుల వైఫల్యాలు తిరిగి జరగకుండా చూడాలని పాలకులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ జిల్లా నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు బూర సైదులు, అయితే గాని కామేష్, పల్సరాజు బండారు శీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు జూలై 7 లోపు రిపోర్ట్ చేయాలి

జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు జూలై 7 లోపు రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో ఉన్న క్రీడా పాఠశాలలో ప్రవేశాల నిమిత్తం నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పెద్దపల్లి జిల్లా నుంచి విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, వివిధ మండలాల నుండి ఎంపికై వచ్చిన విద్యార్థులకు జూన్ 29న జిల్లాస్థాయిలో ఐటిఐ కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల, బాలికలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ఎంపీపీ ఎస్ రాములపల్లికు చెందిన డి.రుద్రంస్ , ఎంపీపీఎస్ బసంత్ నగర్ కు చెందిన జి.హరీష్, రామగుండం పట్టణం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కు చెందిన కే శివానంద్, జూలపల్లి మండలం ఎంపీపీఎస్, పెద్దాపూర్ కు చెందిన ఎస్.డి. అహ్మద్, మంథని మండలం ఎం.పీ.పీ.ఎస్. కు చెందిన ఈ. విరాట్ అగస్త్య, శ్రీరాంపూర్ మండలం ఎం.పి.పి.ఎస్ ఉషన్నపల్లి కు చెందిన జే. అభిజ్ఞ, ఓదెల మండలం శ్రీ వివేకానంద విద్యాలయంకు చెందిన జి.తిరుమల లు ఎంపికైనారని తెలిపారు.రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు జూలై 7 మధ్యాహ్నం 3 గంటల వరకు తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల, హకీంపేట స్కూల్లో రిపోర్ట్ చేయాలని , వీరికి జులై 8న ఉదయం రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయని, విద్యార్థులు తమ వెంట రెండు సెట్లు డాక్యుమెంట్స్ తీసుకురావాలని అక్కపాక సురేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్పూర్తి మనందరికీ ఆదర్శం



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అదనపు కలెక్టర్లు తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జెడ్పిటిసి రాములు, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య మనందరికీ ఆదర్శం



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తెలంగాణ హక్కుల సాధనకు విశేష కృషి చేసిన దొడ్డి కొమురయ్య మనందరికీ ఆదర్శం అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ అన్నారు.గురువారం దొడ్డి కొమురయ్య 78 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కార్యక్రమంలో పాల్గొన్నారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరులో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియంతృత్వ పాలన నుంచి విముక్తికి సాగిన సాయుధ పోరాటం నుంచి స్ఫూర్తిని పొంది వారి ఆశయమైన ప్రజా పాలన సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజగోపాల్, మాతృభూమి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రమాకాంత్, లక్ష్మీనారాయణ, హుస్సేన్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ డిస్పెన్సర్ లను సద్వినియోగం చేసుకోవాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి :



సీఎస్ఆర్ ద్వారా వసతి గృహాలకు వచ్చిన వాటర్ డిస్పెన్సర్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి యూనియన్ బ్యాంక్ సి.ఎస్.ఆర్. నిధులతో స్పాన్సర్ చేసిన 4 వాటర్ డిస్పెన్సర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సీఎస్ఆర్ నిధుల క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మొత్తం నాలుగు వాటర్ డిస్పెన్సర్ లను అందజేసారని, అందులో మూడు బాలుర బీసీ వసతి గృహాల కొరకు, ఒకటి బాలికల బీసి కళాశాల వసతి గృహం కొరకు అందించనున్నట్లు తెలిపారు. ఈ వాటర్ డిస్పెన్సర్ ల నిర్వహణ వసతి గృహాలలో సరిగ్గా జరిగేలా విద్యార్థులు, సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వాటర్ డిస్పెన్సర్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రెండవ విడత ఐటిఐ ప్రవేశాల దరఖాస్తుకు జూలై 15 వరకు గడువు...

ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో మిగిలి ఉన్న సీట్ల కోసం రెండవ విడత ప్రవేశాలకు జూలై 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో 2024-25వ విద్యా సంవత్సరం ప్రవేశాలకు మిగిలి వున్న సీట్ల కోసం రెండవ విడత 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ పదవ తరగతి మెమో, బోనఫైడ్, క్యాస్ట్, ఆధార్, టిసి, ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి %ఈఓ.వశ్రీఖఅస్త్రుఖు.ప్తశీజ.అఅ% వెబ్ సైట్ నందు 100 రూపాయల వెరిఫికేషన్ ఫీజు చెల్లించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ సొంత సెల్ ఫోన్ నెంబర్ ఈ-మెయిల్ ఐడి ఉపయోగించాలని , దరఖాస్తు చేసినపుడు ఉపయోగించి నటువంటి ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడిలను ఐ.టి.ఐ పూర్తయ్యే వరకు మార్చకూడదని, మార్చినచో అడ్మిషన్ క్యాన్సిల్ అయ్యే అవకాశంఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐ.టి.ఐ లలో ఆప్షన్లను ఎంచుకోవాలని , ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని నరసింహాచారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జూలై 5న విలోచవరంలో స్యాండ్ ట్యాక్సీ ప్రారంభం...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి :



మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జూలై 5న ఉదయం 7 గంటల నుంచి ఆన్లైన్ స్యాండ్ ట్యాక్సీ ఇసుక విధానాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు మంథని మండలం విలోచవరం గ్రామంలోని ఇసుక రీచ్ నుంచి స్యాండ్ టాక్సీ విధానాన్ని మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రారంభిస్తున్నామని, మంథని పరిధిలో ఇసుక అవసరమున్న వినియోగదారులు ఆన్ లైన్ మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని, ఒకరోజు లోపల ఇసుక అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంథనిలో ప్రైవేట్ వాహనాల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి వీలులేదని స్యాండ్ ట్యాక్సి ద్వారా మాత్రమే ఇసుక పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆల్ ఇండియన్ రేడియో పాటల పోటీ పరీక్షల్లో బి గ్రేడ్

సాధించిన గట్టపల్లి యువతి

ప్రజా గొంతుక పెద్దపల్లి :



సుల్తానాబాద్ మండల గట్టపల్లి గ్రామానికి చెందిన సాయిధ పోరాట యోధుడు స్వర్గీయ మురళీధర్ రావు మనవరాలు అయిన సుకృతి మేఘమాల ఆల్ ఇండియన్ రేడియో పాటల పోటీ పరీక్షల్లో బి గ్రేడ్ సాధించి తన సత్తా చాటుకున్న సందర్భంలో గట్టపెల్లి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ .. సుల్తానాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు అంతర్జాతీయ కరాటే మాస్టర్ వసంత్ కుమార్ తదితర గ్రామస్తులు సుకృతి మేఘమాలకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ,, అంతర్జాతీయ కరాటే మాస్టర్ యోగాచార్యులు మాస్టర్ ఎస్ సంపత్ కుమార్ కూతురైన సుకృతి మేఘమాల పాటల పోటీల్లో లోనే కాకుండా యోగా తదితర విద్యల్లో ఇతరత్రా అన్ని రంగాల్లో రాణిస్తూ ఇవాళ గట్టపల్లి గ్రామానికి వెన్న తెచ్చిందని కొనియాడారు సుకృతి మేఘమాల రాబోయే కాలంలో ఇంకా కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి తండ్రిగారైన మాస్టర్ సంపత్ కుమార్ కూడా అభినందనలు తెలిపారు.

## గల్ఫ్ దేశం ఖతర్ లో కాంగ్రెస్ నేత జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఆశయాల సాధన కోసం అధికారం కానీ పదవితో కానీ సంబంధం లేకుండా ప్రజలే తన కుటుంబంగా భావిస్తూ,ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, కోరుట్ల నియోజకవర్గం వ్యాప్తంగా గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం,అసమర్థత వల్ల ఎన్నో అభివృద్ధి పనులు కేవలం శిలాఫలకాలకు మాత్రమే పరిమితం అవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ తీవ్ర స్థాయిలో పోరాటం చేసి పనులు త్వరితగతిన పూర్తి అయ్యి ప్రజలకు వినియోగంలోకి వచ్చే విధంగా కృషి చేసిన వ్యక్తి జువ్వాడి నర్సింగరావు అని,అన్ని వర్గాల ప్రజల సేవలో తనదైన శైలిలో ముందుకెళ్తున్న కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా గల్ఫ్ దేశం ఖతర్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి వీరాభిమాని కోరుట్ల మండలం వెంకటాపూర్ ముహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముహమ్మద్ నసీర్ మిత్ర బృందం పాల్గొన్నారు..



# ఘనంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల





కాంగ్రెస్ ధ్రువతార,మాజీ మంత్రి వర్యులు అభివృద్ధి ప్రదాత జువ్వాడి రత్నాకర్ రావు ఆశయ సాధకులు, ప్రజాప్రభుత్వ ప్రతినిధి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కోరుట్ల జువ్వాడి భవన్ లో కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారంలో ఉన్న,లేకున్నా విలువలు కలిగిన రాజకీయాలు చేయడం,కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటు,కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటు, రైతుల సమస్యలపై, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడిన వ్యక్తి జువ్వాడి నర్సింగరావు అని, జువ్వాడి బ్రదర్స్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సింహ భాగం స్థానాలు గెలుచుకుంటామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ పరిసరాల్లోని నిరాశ్రయులకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి చిట్మేల రంజిత్ గుప్తాల ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది..మరియు నివేదిత ఆశ్రమంలోని వృద్ధులకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నదానం నిర్వహించడం జరిగింది.. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. జువ్వాడి నర్సింగరావు పుట్టిన రోజు సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం వ్యాప్తంగా ఫ్లెక్సిలు, సేవా కార్యక్రమాలు,సంబరాలతో పండుగ వాతావరణం నెలకొంది...ఈ కార్యక్రమాల్లో తిరుమల గంగాధర్, కొంతం రాజం,అబ్దుల్ నయీమ్, మచ్చ కవిత, పేరుమండ్ల సత్యనారాయణ,మ్యాకల నర్సయ్య,దండవేని వెంకట్ ,ఎంభేరి సత్యనారాయణ, చిట్మేల రంజిత్ గుప్తా,రిజ్జు పాషా,శ్రీరాముల అమరేందర్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ గుండోజి శ్రీనివాస్ ఎం డి అన్వార్ బి సి సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వాసిం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి చిలువేరి విజయ్ కుమార్, కటుకం దివాకర్, నజ్జు భాయ్, చిట్యాల లక్ష్మి నారాయణ, రియాజ్, చింత రూపలత, చింత అశోక్, తెడ్డు విజయ్, నజీమ్, పసుల కృష్ణా ప్రసాద్, అబ్దుల్ రషీద్, జక్కుల ప్రసాద్,ముజ్జు, కౌన్సిలర్ అన్వర్ ,కండ్ల నరేష్, పెండెం రమేష్, , , చిట్యాల సందీప్, పోతు గంటి శంకర్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు సోగ్రాభి అబ్దుల్ ఖాయ్యూం, బలిజ శివ, శాకిల్ , , అల్లాడి శ్రీనివాస్, నేతి శ్రీనివాస్, , , నెమురి భూమయ్య , అక్బర్,దశరథం, రఫి యుద్దీన్ , తునీకి సాయి, ముత్యాల గంగాధర్ , అయిండ్ల గణేష్,, ఎడ్ల రమేష్, పోగుల భూమయ్య , ముల్క ప్రసాద్, బర్లా ప్రభాకర్, కాశి రెడ్డి, మ్యాధరి లక్ష్మణ్, , చింత కింది రామ్ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# మాడ్గుల మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల జులై 04 (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు )




మాడ్గుల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని ఎంపీ మల్లురవి అన్నారు.మండల పరిధిలోని కొత్త బ్రాహ్మణ పల్లిలో ఉపాధి హామీ నిధులనుండి మంజూరైన 10 లక్షల సిసి రోడ్లు,రెండులక్షల భూగర్భ మురుగునీటి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం అప్పారెడ్డి పల్లి గ్రామంలో భూగర్భ మురుగునీటి కాలువ ప్రారంభం చేసారు, అనంతరం బీసీ కురుమ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి 30 లక్షలతో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాడ్గుల మండల స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అప్పారెడ్డిపల్లి గ్రామంలో మాడ్గుల మండల జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా సన్మానించారు.అనంతరం ఎంపీ మల్లురవి నూతనంగా ఎన్నికై మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఘనంగా సన్మానించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కొలుకులపల్లి ఎంపీటీసీ బట్టు కిషన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, సూదిని శ్రీనివాస్ రెడ్డి,విజయ డైరీచైర్మన్ బొజ్జసాయిరెడ్డి,మాజీ సర్పంచులు గొర్రె రవీందర్ రెడ్డి,ఏర్పులజంగయ్య,అంబాల్ల జంగయ్య గౌడ్,కో ఆప్షన్ సభ్యులు జోజి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,పల్లె జంగయ్య గౌడ్, బోడ్డు యాదయ్య, ఇర్వన్ దళపతి గౌడ్, ఎరుకలి శివకుమార్ గౌడ్, సద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,పల్లేటి యాదయ్య,జెల్ల చంద్రయ్య గౌడ్,జెల్ల రమేష్ గౌడ్, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్ రెడ్డి, సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, తాసిల్దార్ సునీల్, మండల అభివృద్ధి అధికారి పద్మావతి, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి :





గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడ ప్లాస్టిక్ కవర్లు కనిపించవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవం కార్యక్రమం, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపొందించడం పైన ప్రధాన దృష్టి సారించాలని అన్నారు. గ్రామాలలో పూర్తి స్థాయిలో పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, డ్రైనేజీ క్లీన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, గ్రామాలలో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించేలా చూడాలని, రోడ్డుపై ఎక్కడ ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దని అన్నారు. గ్రామాలలో ప్రతిరోజు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించి డంప్ యార్డ్ కు తరలించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, ఇక్కడి పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద గ్రామాల్లో నాటాల్సిన మొక్కల లక్ష్యం ప్రకారం అవసరమైన మేర గుంతల తవ్వకం త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధి హామీ కూలీలకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. మిషన్ భగీరథ సర్వే వివరాలపై ఆరా తీసిన కలెక్టర్ త్రాగునీటి ఇబ్బందులు గ్రామాలలో రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. గ్రామాలలో వంగి ఉన్న విద్యుత్ స్థంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, మొదలగు విద్యుత్ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెద్ద సమస్యలు ఏవైనా ఉంటే వాటి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన కౌంటర్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రతిరోజు వస్తున్న దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి ::

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 4 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభసించే విద్యార్థులు అందరూ దారిద్ర్య రేఖకు దిగువనున్న వారే ఉంటారని ఓపికతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.



బుధవారం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సారంగపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. పుస్తకాలు, స్కూల్ యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తరగతి గదులను, పాఠశాల ఆవరణ పరిశీలిస్తూ సమర్థ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పనతో పాటు పాఠశాలను ఆహ్లాదకకరంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు సర్వన్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ ఐ విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ను తనీఖీ చేసిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :



మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న మంథని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్ రికార్డులను, ఆన్ లైన్ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా విధానాన్ని కలెక్టర్ ఆరా తీశారు. స్టేజ్ 2 కాంట్రాక్టర్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా చేస్తున్నామని, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ వారు ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు వచ్చి ఈపాస్ యంత్రం ద్వారా స్టాక్ తీసుకుని వెళ్తారని ఎం.ఎల్.ఎస్. పాయింట్ అధికారి డిప్యూటీ తహసిల్దార్ టి.మీనా భాయ్ కలెక్టర్ కు వివరించారు.

# రైతులకు ఆగస్టులో రుణమాఫీ.

త్వరలో కొత్త రేషన్ కార్డులు జారీ.
మంజూరైన పనులు పారదర్శకంగా ఉండాలి.
రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పాలకీడు మండలంలో తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ, పోలీస్ కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి అన్ని రంగాల్లో నేను మంత్రిగా ఉన్నప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతం పూర్తి గా గిరిజన ప్రాంతం కావడం తో ప్రత్యేకంగా నా వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పరిపాలన సరిగా సాగాలనే సంకల్పంతో మండలంలో శాశ్వతంగా రూ. కోటి రూపాయల చొప్పున ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు అలాగే ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 1.43 కోట్లు నిధులు మంజూరు చేసి శంకుస్థాపనలు చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. రూ. 9 కోట్లతో పాలకీడు నుండి లింగా పురం వరకు అలాగే రూ. 2.50 కోట్లతో చెరువు తండా నుండి దేవల తండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆగస్టులో రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల తో రైతులకు రుణ మాఫీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రెండు విడతల్లో కూడా 20 వేల కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా తెలిపారు. త్వరలో అర్హులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అలాగే సన్న బియ్యం అందచేయనున్నట్లు అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో డాక్టర్. కోటా చలం, తహసీల్దార్ శ్రీదేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆద్వర్యంలో బంద్ విజయవంతం



కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నీట్ పేపర్ లీకేజ్ కి వ్యతిరేకంగా, నేడు దేశవ్యాప్తంగా విద్య సంస్థల బంద్ కు, విద్యార్థి యువజన సంఘాలు పిలుపు మేరకు, కల్వకుర్తి పట్టణం లో ప్రవేట్ మరియు గవర్నమెంట్ కళాశాలలు మరియు పాఠశాలలు బందు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో %చీూఖ×% నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు జారుపుల శ్రీను నాయక్, నాగర్ కర్నూల్ లో జిల్లా కార్యదర్శి తరుణ్ తది తరులు పాల్గొన్నారు

# జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించిన కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రిజ్వాన్ పాషా

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి నాయకుడు జువ్వాడి నర్సింగరావు జన్మదినం పురస్కరించుకుని కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రిజ్వాన్ పాషా ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేదలకు,యాచకులకు అన్నదానం నిర్వహించారు.అభిమాన నాయకుడి పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించిన యువ నాయకుడు ఎండి రిజ్వాన్ పాషా ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కౌన్సిలర్, యం ఏ నయీం,నాగ భూషణం, కోరుట్ల మండల అధ్యక్షులు కుంతం రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , కోరుట్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, సొకరాబీ, నరసన్న, ఏం బేరి సత్యనారాయణ, వెంకటేష్, కాశిరెడ్డి, మల్కా ప్రసాద్, పోతుగంటి శంకర్ గౌడ్, ముహమ్మద్ ముజ్జు,గణేష్, గంగాధర్, సృజన్, లక్ష్మి నారాయణ, అమరేందర్, భూమయ్య, దివాకర్, గణేష్, విజయ్, జిబ్రాన్, ఎడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూ కేటాయింపులు పూర్తి చేయాలి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మంథని అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.



గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పురపాలక కార్యాలయంలో అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ తదితర అంశాలపై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత శాఖలకు భూ కేటాయింపులు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో వంద పడకల ఆసుపత్రి , మున్సిపల్ కార్యాలయ, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ , రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ నిర్మాణాలకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.

గుంజమడుగు, సిరిపురం, అడవి సోమన్ పల్లి వద్ద బహుళ జాతీయ కంపెనీ కోకోకోలా ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం భూ సేకరణ వివరాలు, అదేవిధంగా మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సమీకృత గురుకులాల విద్యా సంస్థల ఏర్పాటు కోసం అవసరమైన 25 ఎకరాల భూమినీ గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సుందిళ్ల బ్యారేజీ, పంప్ హౌజ్ వివరాలను కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వరంగల్ మంచిర్యాల 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం నిర్వాసితులకు జరుగుతున్న చెల్లింపుల పురోగతి వివరాలను కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. చట్ట ప్రకారం నిర్వాసితులకు చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేసి అవసరమైన భూమిని జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని, ఈ ప్రక్రియ నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మంథని తహసిల్దార్, మునిసిపల్ కమీషనర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పాఠశాల గ్రౌండ్ లెవెలింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి :



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గద్దలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిట్టుపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ , అంగన్వాడీ కేంద్రం, మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మంథనిలోని జిల్లా పరిషత్ (బాలుర)ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ (బాలికల)ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు.



ప్రభుత్వ పాఠశాలలోనీ తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా,పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఏక్లాస్ పూర్ లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నీరు నిల్వ ఉండడం గమనించిన కలెక్టర్ గ్రౌండ్ లెవెలింగ్ పనులు చేపట్టి వెంటనే పూర్తి చేయాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో సగం నిర్మాణం పూర్తి చేసుకున్న రెండు తరగతి గదుల పెండింగ్ పనుల వివరాలు, ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బిట్టుపల్లి గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. బిట్టుపల్లి అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా, లైట్లు, ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. మంథనిలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గతంలో 16 లక్షల అంచనా వ్యయంతో మంజూరు చేసిన స్టేజి, కిచెన్ షెడ్, ఎంట్రెన్స్ కమాన్, కారిడార్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలు తెలుసుకునీ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనీఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, ఏఈ పంచాయతీ రాజ్ అనుదీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నర్సింగరావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు జన్మదినం సందర్భంగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ, మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,గుండోజి శ్రీనివాస్, నాయకులు చింతకింది రాంప్రసాద్ , ఉయ్యాల శోభన్, కొంతం నవీన్ ,ధనని లక్ష్మణ్, సిరికొండ రాములు, మైస రాజేష్, బలిజ శివకుమార్, చిట్యాల సందీప్, ఉయ్యాల మాదేశ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగునికి వీల్ చైర్ అందించిన మాజీ సర్పంచ్ రాములు

కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)



కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామనికి చెందిన కర్నాటి కుషాల్ గౌడ్ తండ్రి కర్నాటి కాశ గౌడ్ వయసు 8 సంవత్సరాలు ఇతడు పుట్టుకతోనే ,పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు తన సొంత డబ్బులతో బాలునికి వీల్ చైర్ అందించడం జరిగింది. అలాగే గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన గానీ , నా సహకారం ఉంటుందన్నారు. బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రవి, శ్యామ్ సుందర్ రెడ్డి, నాపమల్లయ్య, నాప రామకృష్ణ, సుల్తాన్, బాలరాజు, నరసింహ, సత్యనారాయణ, రాము, శ్రీను, పవన్, శ్రీశైలం, పర్వరాములు, వెంకటయ్య, శివ, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శివ నాగ స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం ఆలయ వ్యవస్థాపకులు శివ నాగ స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు వితరణగా అందజేశారు. విద్య అనుగ్రహం కింద మండలంలోని సింగవరం, నరసాపురం, పాత మారేడుబాక, కొత్త మారేడుబాక, వైట్ నాగారం గ్రామాలకు చెందిన అన్ని ప్రైమరీ స్కూళ్లలోని సుమారు 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. పేద విద్యార్థులకు సహాయం చేయుట కొరకు విద్యా అనుగ్రహం ద్వారా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపకులు శివ నాగ స్వామి తెలియజేశారు.

# జులై 10 డిమాండ్స్ డే జయప్రదం చేయండి...



- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 10న డిమాండ్స్ డే జరపాలని ముద్రించిన కరపత్రాలను ఈరోజు సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేస్తామని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేస్తామని, అందులో భాగమే కొత్త బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించకుండా కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడానికి వేలం వేస్తున్నది,పిఎఫ్ కట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్న యజమానులపై వేసే పెనాల్టీని తగ్గించింది, ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్ ను నాశనం చేసి, ఇప్పుడు జియో, ఎయిర్టెల్ సంస్థల సెల్ ఫోన్ చార్జీలు పెంచుకోవడానికి అనుమతి ఇచ్చింది, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల్లో కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది, 73 రంగాల షెడ్యూల్ పరిశ్రమల వేతనాలు పెంచకుండా కేవలం జీవో నెంబర్లు మార్చి గెజిట్ చేయడం దుర్మార్గం, ముఖ్యమంత్రి గారు పరిశ్రమల యజమానులు,కార్పొరేట్ సంస్థల అధిపతులతో మాత్రమే చర్చిస్తున్నారు,రాష్ట్రంలోని కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించడం లేదు, కార్మిక శాఖ మంత్రి ని కూడా ఇప్పటివరకు నిర్ణయించలేదు, అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి.ఈ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు, అందుకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు మార్చుకోవాలని, కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపివేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, వివిధ రంగాల కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో జులై 10న మండల, పట్టణ,పారిశ్రామిక కేంద్రాల్లో డిమాండ్స్ నిర్వహించాలని సిఐటియు పిలుపునిచ్చింది. అందులో భాగంగా జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు జులై జులై 10న పెద్ద ఎత్తున డిమాండ్స్ డే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌన్ల బ్రహ్మచారి, నాయకులు మహేందర్,రాజమౌళి, రమేష్, ప్రసాద్,సంపత్,స్వామి, లచ్చయ్య. రమేష్. విలాస్. ప్రసాద్. వెంకటేష్. తిరుపతి. ఓదెలు. సతీష్. వసంత్. శీను. మల్లేష్. అబ్బాస్. అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పీర్ల పండగ వేడుకలను ప్రారంభించవలసిందిగా మంత్రి ఉత్తమ్ కు ఆహ్వానం పలికిన ముజావర్లు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

మొహరం పీర్ల పండుగ మహోత్సవం ఈ నెల 7 నుంచి 17 వరకు హుజూర్ నగర్ పట్టణంలోని పీర్ల చావిడి బజారులో జరగనుండగా ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర భారీ నీటపారుదల మరియుపౌర సరఫరా శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులను సతీ సమేతంగా ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదగా కార్యక్రమం ను ప్రారంభం చేయాల్సిందిగా పీర్ల ముజవర్ లు షేక్ సైదా నాగుల్ మీరా మోయిన్ ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి షంమ్మ లో సత్కరించి ప్రత్యేక ఆహ్వానం పలకడం జరిగింది. మహోన్నత కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని మంత్రి ముజావర్లకు తెలియజేశాను అనంతరం హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చలమందరాజు పట్టణ ఎస్ఐ ముత్తయ్య ఆర్డిఓ శ్రీనివాసులు తహసిల్దార్ నాగార్జున్ రెడ్డి కి ,ఛైర్పర్సన్ గెల్లి అర్చనా రవి ,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మరియు పాలకవర్గనికి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది కి తదితర ముఖ్య నాయకులకి గ్రామ పెద్దలకి ఆహ్వాన పత్రాలు అందజేసి ఆహ్వానం పలికారు జరిగింది. ఇట్టి కార్యక్రమం లోమీరా పాషా గౌడ్ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపుదాసు కృష్ణ గౌడ్,పాలకూరు బాబు ,ముజవార్ ఖాసిం సాబ్, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.











ప్రజా గొంతుక

శుక్రవారం05 జులై 2024

# తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,ఉద్యమ కారుడు,తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సందర్భంగా జనగాం జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్,భవనాల శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 వశతాబ్దంలో ఆధిపత్యానికి,అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య గారు తొలి అమరుడు అయ్యాడని తెలిపారు.తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.భారతదేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరాలకే ప్రాణ త్యాగం చేస్తే,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తికోసం చేసిన పొరటంలో,దొడ్డి కొమురయ్య

19 సంవత్సరాలకే అమరుడయ్యాడన్నారు.దొడ్డి కొమురయ్య స్ఫూర్తి 1969 తెలంగాణ ఉద్యమంలో,మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సమాజానికి దారి చూపిందన్నారు.దళిత, గిరిజన, ఆదివాసిలకు భూపంపిణీ చట్టాలు రావడానికి,2013 భూసేకరణ చట్టం రావడం వెనకాల దొడ్డికొమురయ్య త్యాగం ఉందన్నారు.ఈ ప్రభుత్వం లో దొడ్డి కొమురయ్య వర్ధంతి, జయంతి లు ఘనంత నిర్వహిస్తున్నామని,హైదరాబాద్ లోని ట్యాంక్ బ్యాండ్ వద్ద దొడ్డికొమురయ్య విగ్రహం పెట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహకారం తో కాంస్య విగ్రహం పెడుతున్నామన్నారు.దొడ్డి కొమురయ్య తెలంగాణ చరిత్రలో వీరుడిగా చిరస్థాయిలో నిలిచిపోతాడాన్నారు.ఆయన చరిత్ర ఒక కులానికో,మతానికో సంభదించింది కాదని అన్నారు.













